


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 254, చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, వెల రూ. 2 రూ/ ఆదివారం - 22 - 09 - 2024 సెల్ : 9441626873 , 8333857773

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## తనను వ్యతిరేకించే వారి మాట కూడా వినేవాడే పాలకుడు

ప్రజాస్వామ్యం, పాలకుల వ్యవహార తీరుపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తనను వ్యతిరేకించే వారి మాటను పాలకుడు వినడమే ప్రజాస్వామ్యానికి అసలైన పరీక్షగా పేర్కొన్నారు.



2

## 28 నుంచి కైలాస- మానస సరోవర యాత్ర

కరోనా తర్వాత ఇదే మొదటిసారి

కైలాస- మానస సరోవర యాత్రికులకు తీపికబురు. ఈ యాత్ర సెప్టెంబరు 28 నుంచి ప్రారంభం కానుంది.

పిథోరగఢ్,: కైలాస- మానస సరోవర యాత్రికులకు తీపికబురు. ఈ యాత్ర సెప్టెంబరు 28 నుంచి ప్రారంభం కానుంది. కుమావోన్ మండల్ వికాస్ నిగమ్(కేఎంబీఎన్) మిగతా..2లో



## పాలనా వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకే లడ్డూ రాజకీయం



- దేవుడి మీద రాజకీయం చంద్రబాబుకే చెల్లింది
- కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూపై విష ప్రచారంతో డైవర్ట్ రాజకీయం చేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు.
- దేవుడి మీద రాజకీయం చేయడం చంద్రబాబుకే చెల్లిందని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూపై విష ప్రచారంతో డైవర్ట్ రాజకీయం చేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు.బొత్స శనివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ దేవుడి మీద రాజకీయం చేయడం చంద్రబాబుకే చెల్లిందని మండిపడ్డారు. ఇప్పటిదాకా పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం బడ్జెట్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చలేదని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదన్నారు. ఎంత మందికి తల్లికి వందనం ఇచ్చారని, ఎంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఇచ్చారని, మీరు హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మార్చేందుకు తిరుమల లడ్డూపై వివాదం రేపారని బొత్స విమర్శించారు. వరదల్లో ఎంతమంది చనిపోయారో నిజమైన లెక్కలు మీరు చెప్పక పోయినా విజయవాడ కనకదుర్గ అమ్మవారికి తెలుసన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంత మందిని చంపారో చెప్పండని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో మీరే కదా అధికారంలో ఉన్నారని, చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తిరుమల లడ్డూ వివాదంలో విచారణ చేసి నిజాల నిగ్గు తేల్చాలని, ఆరోపణలపై న్యాయ విచారణ లేదా సీబీలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేవుడికి అపచారం చేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేవుడి మహా ప్రసాదంపై తప్పుడు ప్రచారం మంచి పద్ధతి కాదన్నారు. దేవుడితో రాజకీయ ఆటలాడితే ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు.చంద్రబాబు ప్రభుత్వం ప్రజల మనోభావాలతో ఆడుకుంటోందని, దైవ ప్రసాదంపై చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు, టీటీడీ ఈవో మాటలలకు మధ్య పొంతనలేదన్నారు. తిరుమల లడ్డూ విషయంపై విచారణ చేసి నిజాలు తేల్చి విచారణలో తప్పుచేసినట్టు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోండని సూచించారు. దేవుని ప్రసాదంపై రాజకీయ ఉపన్యాసాలు చేస్తున్నారని.. వాస్తవాలను మిగతా..2లో

## ఆలయ శుద్ధికి ఏపీ సీఎం

# చంద్రబాబు ఆదేశం

తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి?

మంత్రులు, సీఎస్‌తో అత్యవసర భేటీ

టీటీడీ ఈవోతో రెండుసార్లు టెలీకాన్ఫరెన్స్

భక్తుల విశ్వాసాన్ని కాపాడతామని హామీ

తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని ని స్పష్టం చేసిన ఏపీ సీఎం

మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష

సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోకు ఆదేశం



తిరుమల శ్రీవారి వారి లడ్డూలో వాడకూడని పదార్థాలను వినియోగించిన నేపథ్యంలో లడ్డూలు తయారు చేసే పోటుతో పాటు, నెయ్యి భద్రపరిచిన ప్రదేశాలను సంప్రోక్షణ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ ఈవో, అధికారులతో శుక్రవారం రెండుసార్లు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి ముందు.. గత వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.లడ్డూ తయారీ విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవో శ్యామలరావును సీఎం ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చలు జరుపుతామని ప్రకటించారు. భక్తుల విశ్వాసాలను, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని హామీ ఇచ్చారు. తిరుమల సంప్రోక్షణకు సంబంధించిన విధివిధానాలు తెలియజేసేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టింది.తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైందని చెబుతూ.. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మిగతా..2లో

## 9వ సారి అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తెల్లవారుజామున అమెరికా పర్యటనకు బయలుదేరారు.

ఈ పర్యటనలో ప్రధాని మోదీ క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. పలు ద్వైపాక్షిక సమావేశాల్లో ప్రధాని పాల్గొననున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తెల్లవారుజామున అమెరికా పర్యటనకు బయలుదేరారు. మిగతా..2లో

## ఆ విషయం డైవర్ట్ చేసేందుకు

# విజయసాయిరెడ్డి ట్వీట్లు



- తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నుంచి ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు ఎంపీ విజయసాయిరెడ్డి వరస ట్వీట్లు చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు.
- విజయసాయిరెడ్డి గుంట నక్కలా వ్యవహరిస్తూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై ట్విటర్ వేదికగా మ్నెరుగుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- వైసీపీ అధినేత జగన్ వైఖరి, నియంతృత్వ పోకడలు భరించలేక ఆ పార్టీని నేతలు వీడుతున్నారని వెంకన్న ఎద్దేవా చేశారు.

విజయవాడ: తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నుంచి ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు ఎంపీ విజయసాయిరెడ్డి వరస ట్వీట్లు చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. విజయసాయిరెడ్డి గుంట నక్కలా వ్యవహరిస్తూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై ట్విటర్ వేదికగా మ్నెరుగుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత జగన్ వైఖరి, నియంతృత్వ పోకడలు భరించలేక ఆ పార్టీని నేతలు వీడుతున్నారని వెంకన్న ఎద్దేవా చేశారు. ట్విటర్‌లో ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఎందుకు పోస్టులు పెడుతున్నావో అందరికీ తెలుసంటూ విజయసాయిరెడ్డిపై బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ..” మిగతా..2లో

## ‘అమృత్ టెండర్లలో సీఎం రేవంత్ కుటుంబీకుల భారీ అవినీతి’

అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబీకులు భారీ అవినీతిని పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

అమృత్ టెండర్లలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చాలంటూ నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

“ఈరోజు అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ ఎలాంటి అర్హతలు లేకున్నా దొడ్డిదారిన రూ. 1137 కోట్ల పనుల దక్కించుకున్న పత్రాలు ఇవిగో.



హైదరాబాద్,: అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబీకులు భారీ అవినీతిని పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమృత్ టెండర్లలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చాలంటూ నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.“ఈరోజు అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి మిగతా..2లో

## నేను వివరణ ఇవ్వకుండానే విజిలెన్స్ విచారణ పూర్తి చేశారు



టీటీడీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో విచారణ జరుపుతున్నారన్న వైవీ

టీటీడీ వ్యవహారాల్లో విచారణ చేసే అధికారం రాష్ట్ర విజిలెన్స్ కు లేదని వ్యాఖ్య

టీటీడీకి సొంత విజిలెన్స్ ఉందన్న వైవీ

తనపై నిర్వహిస్తున్న రాష్ట్ర విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విచారణను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాను టీటీడీ ఛైర్మన్ గా మిగతా..2లో

## ఆర్థికాభివృద్ధిని దాయడం సరికాదు



2

- కాళేశ్వరం తెలంగాణ రైతుకు వెయ్యి ఏనుగుల బలం
- ఆర్థికాభివృద్ధిని దాయడం సరికాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావు అభిప్రాయపడ్డారు.
- ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి పొన్నం



- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.
- ఇవాళ మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ మండలంలోని పిల్లి గుడిసెలులో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించి, పెండింగ్ పనుల గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఇవాళ మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ మండలంలోని పిల్లి గుడిసెలులో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించి, పెండింగ్ పనుల గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. మిగతా..2లో

## ‘ఉద్యోగాల సృష్టి.. మా అజెండా!’

‘ట్రిపుల్ ఐటీలో సమస్యలు పరిష్కరిస్తాం’

విజయవాడలో జరిగిన భారత పరిశ్రమల శాఖ సదరన్? రీజినల్? కౌన్సిల్? సమావేశంలో మంత్రి లోకేష్? పాల్గొన్నారు.




విజయవాడలో జరిగిన భారత పరిశ్రమల శాఖ సదరన్? రీజినల్? కౌన్సిల్? సమావేశంలో మంత్రి లోకేష్? పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు సృష్టించాలన్న మిగతా..2లో

అఖండ భూమి
ఆదివారం 22-09-2024

# తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం



వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు. వారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం ఉదయం మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. లడ్డు కల్తీ వ్యవహారంపై సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను సీఎం ఆదేశించారు.గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో లడ్డు తయారీ అపవిత్రంగా మారిందని, తయారీ ప్రక్రియలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై తాము సీరియస్ గా విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందన్నారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్ లతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని భక్తులకు ఆయన హామీ ఇచ్చారు. తిరుమల పవిత్రతకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

### మీడియాతో చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

"తిరుమలకు 200 ఏళ్ల పైబడిన చరిత్ర ఉంది. ఇంట్లో స్వామి వారి లడ్డూ ఉంటే ఇల్లంతా ఘుమఘులాడే వాసన వచ్చేది. అంతటి పవిత్రత, విశిష్టత ఉన్న లడ్డూను కల్తీ చేయడమే కాక జగన్ ఎదురుదాడి చేస్తారా? ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మార్చుకోరా..? స్వామి వారి అన్న ప్రసాదం స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు పెట్టాం. తిరుమల శ్రీవారి విషయంలో నేను ఒకటికి పదిసార్లు ఆలోచిస్తా. స్వామివారి విషయంలో అపచారం తలపెట్టే మాటలు పొరపాటున కూడా చేయం. వాస్తవాలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనే బాధ నాకూ ఉంది. అలాగని గత పాలకులు చేసిన దుర్మార్గాలు చూస్తూ ఊరుకోవాలా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూ వ్యవహారంపై స్పందించారు. తిరుమల శ్రీవారికి నైవేద్యం పెట్టే పరమ పవిత్రమైన లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి? అంటూ ఎత్తిపొడిచారు. ఆచారాలను, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమలపై దృష్టి సారించామని... టీటీడీని ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పానని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక లడ్డూ నాణ్యత పెంచి, పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని చంద్రబాబు వివరించారు. లడ్డూ నాణ్యత పెంచడం కోసం నందిని సంస్థ నుంచి నెయ్యి కొనుగోలు చేశారని తెలిపారు. ప్రక్షాళన చేయమని చెప్పడం ఆలస్యం... అన్ని పనులు చకచకా చేసేశారని టీటీడీ ఈవో శ్యామలరావును అభినందించారు. ఇవన్నీ ఆయన ప్రతి రోజూ బయటికొచ్చి చెప్పుకోలేదని... ఈవోగా తన పని తాను చేసుకుంటూ పోయారని కితాబిచ్చారు. టీటీడీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనేది చర్చిస్తున్నామని... జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంప్రోక్షణ తీరుతెన్నులు ఎలా ఉండాలో సలహాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో నాణ్యత పరీక్షలు, సంప్రోక్షణ చేపట్టాలనుకుంటున్నామని... ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నామని వివరించారు.

# పాలనా వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకే లడ్డూ రాజకీయం

పక్కన పెట్టి వైఎస్సార్సీపీపై బురదజల్లడం ఎంత వరకు న్యాయమన్నారు. మీ రాజకీయాల కోసం దేవుడిని బయటకు తీసుకువస్తారా?. కృష్ణారావు లాంటి వారు ప్రసాదంలో తప్పు జరగలేదని చెప్పారు. జరిగితే వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అది నిరూపించ లేకపోతే చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. దేవుడి మీద రాజకీయం చేయడం చంద్రబాబుకే చెల్లిందన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తిరుమల లడ్డూ వివాదంలో విచారణ చేసి నిజాలు తేల్చాలి. దేవుడికి అపచారం చేస్తే శిక్ష అనుభవించాల్సిందేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే, ప్రసాదంపై వచ్చిన ఆరోపణలపై న్యాయ విచారణ లేదా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ బొత్స శనివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. ?ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకు విష ప్రచారం చేస్తున్నారు. దేవుడి మహా ప్రసాదంపై తప్పుడు ప్రచారం మంచి పద్ధతి కాదు. దేవుడి మీద రాజకీయం చేయడం చంద్రబాబుకే చెల్లింది. దేవుడితో రాజకీయాలు చేయడం ఎందుకు?. దేవుడితో ఆటలాడితే ఎప్పటికైనా శిక్ష తప్పదు. దేవుడికి అపచారం చేస్తే శిక్ష అనుభవించాల్సిందే. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే విచారణ చేయించండి. విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయండి. కొన్ని పత్రికలు తప్పుగా వార్తలు రాస్తున్నాయి. ఇంతటితో ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు, పత్రికలు ఆపాలి. శ్రీవారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు, టీటీడీ ఈవో మాటలకు మధ్య పొంతనలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో మీరే కదా అధికారంలో ఉన్నారు. తిరుమల లడ్డూ విషయంపై విచారణ చేసి నిజాలు తేల్చండి. విచారణలో తప్పుచేసినట్టు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోండి. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల మనోభావాలతో ఆడుకుంటోంది. లడ్డూ ప్రసాదం కోట్లాది మంది భక్తుల మనోభావాలతో కూడినది. దైవ ప్రసాదంపై చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరం. నెయ్యి వస్తే టీటీడీ టెస్టులు చేసిన తరువాతే ప్రసాదానికి తీసుకుంటుంది. ఇది



ఎన్నో ఏళ్ల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ప్రపంచంలోనే కోట్లాది మంది భక్తులు వేంకటేశ్వర స్వామికి ఉన్నారు. అటువంటి దేవుని ప్రసాదంపై రాజకీయ ఉపన్యాసాలు చేస్తున్నారు. వాస్తవాలను పక్కన పెట్టి వైఎస్సార్‌సీపీపై బురదజల్లడం ఎంత వరకు న్యాయం. మీ రాజకీయాల కోసం దేవుడిని బయటకు తీసుకువస్తారా?. కృష్ణారావు లాంటి వారు ప్రసాదంలో తప్పు జరగలేదని చెప్పారు. జరిగితే వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అది నిరూపించ లేకపోతే చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కృష్ణారావు మాటలతో నేను ఏకీభవిస్తున్నాను.రాష్ట్రంలోని సమస్యలను డైవర్ట్ చేసేందుకే కుట్ర రాజకీయం చేస్తున్నారు. ఇప్పటిదాకా పూర్తి స్థాయిలో బడ్జెట్ ఎందుకు పెట్టలేదు?. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీనైనా నెరవేర్చారా?. సూపర్ సిక్స్‌లో ఎన్ని హామీలు అమలు చేశారు. ఎంత మంది తల్లికి వందనం ఇచ్చారు. ఎంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఇచ్చారు. మీరు హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మార్చేందుకు చూస్తున్నారు. వరదల్లో ఎంతమంది చనిపోయారో నిజంగా చెప్పండి. మీరు చెప్పక పోయినా విజయవాడ కనకదుర్గ అమ్మవారికి తెలుసు. మూడు రోజుల పాటు తిండి నీళ్ళు లేక చనిపోయిన ఘటన దేశంలో ఎక్కడ జరగలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంత మందిని చంపారో చెప్పండి' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఆ మూడు కుటుంబాలే
## జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపించాయి

జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు."1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు" అని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు.గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

## 'అమృత్ టెండర్లలో సీఎం రేవంత్ కుటుంబీకుల భారీ అవినీతి'

బావమరిది కంపెనీ ఎలాంటి అర్హతలు లేకున్నా దొడ్డిదారిన రూ. 1137 కోట్ల పనుల దక్కించుకున్న పత్రాలు ఇవిగో.ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీని రంగంలోకి దించి టెండర్లలో తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను దక్కించుకున్న రేవంత్ రెడ్డి కుటుంబం. ఆ తర్వాత ఇదే కంపెనీతో తన సొంత బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీతో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ. ఇదే కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా వేలకోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పజెప్తుంది.ప్రజలకు అందుబాటులో ఉంచకుండా చీకటి వ్యవహారాన్ని నడుపుతుంది.అమృత్ పథకంలో ఇప్పటిదాకా జరిగిన టెండర్ల పైన పూర్తిస్థాయి విచారణ జరిపి, టెండర్లు దక్కించుకున్న ప్రతి కంపెనీ వివరాలను బయటపెట్టాలి. 9 నెలలుగా రాష్ట్ర లోని అవినీతి పూరిత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ప్రతి టెండర్ పైన విచారణ జరిపి సమీక్ష చేసి అక్రమాలు జరిగిన ప్రతి టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి టెండర్ల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా" అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమృత్ పథకం టెండర్లపై విచారణ జరిపి అక్రమాలు వెలికి తీయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, టోచన్ సాహులకు ఆయన శుక్రవారం లేఖ రాశారు. దీనిపై విచారణ చేసి నిజనిజాలు నిగ్గుతేల్చాలని లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడే అవినీతిలో కేంద్రానికీ వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ట్విటర్ వేదికగా తెలియజేశారు.

### అర్హత లేని వారికి..

అమృత్ పథకానికి టెండర్లు పిలిచి అర్హత లేని వారికి కాంట్రాక్టులు కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన కంపెనీలకే కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. టెండర్లు, పనులు దక్కించుకున్న కంపెనీల వివరాలను కేంద్ర ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకం కింద తెలంగాణకు కేంద్రం కేటాయించిన రూ.1500కోట్ల విలువైన పనలను సీఎం రేవంత్ తన కుటుంబసభ్యులకే కేటాయించుకున్నారని ఆరోపిస్తూ లేఖ రాశారు.

## ఆర్థికాభివృద్ధిని దాయడం సరికాదు

ఆర్థికాభివృద్ధిని దాయడం సరికాదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్థికంగా దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దామని, అయితే ఆ పరిస్థితిని కాంగ్రెస్ మసిపూసి మారేడుకాయ చేస్తూ దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందిందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ పాలనపై అబద్ధపు ప్రచారం మానలేదని ఆరోపించారు.తాజాగా 16వ ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ఆర్థిక పరిస్థితి పై ఉంచిన వివరాలు ఇందుకు అద్దం పడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తమ ప్రభుత్వ వైఫల్యాలను, ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయలేని దుస్థితిని కప్పిపుచ్చుకునేందుకు, తమ అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి ప్రచారానికి దిగిందన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త.. అంటూ పోస్ట్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుకు వెయ్యి ఏనుగుల బలమని, మేడిగడ్డ కొట్టుకుపోయిందని, కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగపాలయ్యాయని చిల్లర రాజకీయా లు చేసిన కాంగ్రెస్..ఇవాళ సిగ్గుతో తలదించుకోవాలని మాజీమంత్రి టి.హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లాలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో 21 టీఎంసీల నీరు చేరడంతో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలసి శుక్రవారం హరీశ్‌రావు సందర్శించి పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయి ఉంటే ఈ రోజు మల్లన్నసాగర్‌లోకి ఇంత నీరు ఎక్కడి నుంచి వచ్చిందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి నుంచి లక్ష్మీబరాజ్, అన్నపూర్ణ బ్యారేజ్ నుంచి రంగనాయకసాగర్, అక్కడి నుంచి మల్లన్నసాగర్.. ఇక్కడి నుంచి కొండపోచమ్మ సాగర్ దాక గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే అది కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండటం వల్లనే సాధ్యమైందని చెప్పారు.

### మల్లన్నసాగర్ వద్ద ఉద్రిక్తత

మల్లన్నసాగర్‌ను సందర్శనకు హరీశ్‌రావు తదితరులు వస్తున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. కాంగ్రెస్ నాయకుల ను బలవంతంగా అక్కడి నుంచి పోలీసులు పంపించారు. మధ్యాహ్నం భారీ కాన్వాయ్, వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులతో హరీశ్‌రావు అక్కడికి చేరుకున్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మల్లన్నసాగర్ పరిసరాలు అంతా పోలీస్ నిఘా నీడలోనే కనిపించాయి.

## 'ఉద్యోగాల సృష్టి.. మా అజెండా!'

ఒకే ఒక అజెండా తమది అని అన్నారు.వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. కేవలం ఏపీ లోనే కాదు దేశంలో అందరి ముందున్న లక్ష్యం ఇదేనని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు కూడా నిత్యం ఇదే ఆలోచిస్తుంటారని తెలిపారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఇప్పుడు ఏపీ దృష్టి పెట్టిందన్నారు. వేగంగా అనుమతులు, యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. మానవ వనరుల నైపుణ్యం ఉండేలా తీర్చిదిద్దుతున్నారు. ఏఐ వంటి సాంకేతికతల కేంద్రంగా విశాఖను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని మరోసారి ఉద్ఘాటించారు. నెల రోజుల్లో ఎకనామిక్? డెవలప్మెంట్? బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. పెట్టుబడుల కోసం మేమే మీ వద్దకు వస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. ట్రిపుల్ ఐటీలలో అన్ని సమస్యలు పరిష్కరించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత నాది అని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.సామాజిక బాధ్యతతో విజయవాడ వరద బాధితులకు 1565 మంది నూజివీడు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు యోగా గురువు శ్రీధర్ ఆధ్వర్యంలో రూ.2,82,313 విరాళంగా అందజేశారు. బాధితులకు ఇంతమంది అండగా నిలవడం చాలా గొప్ప విషయం. నా చెల్లెళ్లకు తమ్ముళ్లకు హామీ ఇస్తున్నాను. అన్ని సమస్యలు పరిష్కరించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత నాది అని మంత్రి లోకేష్ తెలిపారు.

## తనను వ్యతిరేకించే వారి మాట కూడా వినేవాడే పాలకుడు

ముంబై: ప్రజాస్వామ్యం, పాలకుల వ్యవహార తీరుపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తనను వ్యతిరేకించే వారి మాటను పాలకుడు వినడమే ప్రజాస్వామ్యానికి అసలైన పరీక్షగా పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలను స్వీకరించి, దానిపై ఆత్మపరిశీలన చేసుకుంటాడని చెప్పారు. రచయితలు, మేధావులు, కవులు నిర్భయంగా తమ భావాలను వ్యక్తీకరించాలని తెలిపారు.పుణెలోని ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద పరీక్ష ఏంటంటే.. ప్రజలు ఎలాంటి అభిప్రాయాన్ని అందించినా దాన్ని పాలకుడు సహించవలసి ఉంటుందన్నారు. ఆ ఆలోచనలను పరిగణలోకి తీసుకొని నడుచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దేశంలో విమర్శకుల అభిప్రాయ బేధాల్లో సమస్య లేదు కానీ.. అభిప్రాయాలను వెల్లడించడంలోనే సమస్య ఉంది. మనం రైటిస్టులు, లెఫ్టిస్టులం కాదు. మనం అవకాశవాదులం. రచయితలు, మేధావులు ఎలాంటి భయం లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని కోరుతున్నాం. ఒకరి లోపాలను గుర్తించేందుకు ఎప్పుడూ విమర్శకులు చుట్టుముట్టాల్సిన అవసరం ఉంది. అంటరానితనం, సామాజిక న్యూనత భావం, ఆధిపత్యం కొనసాగినంత కాలం దేశం అభివృద్ధి చెందదని అన్నారు.

## 28 నుంచి కైలాస- మానస సరోవర యాత్ర



అనే సంస్థ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఇది కేంద్ర ప్రభుత్వం, ఉత్తరాఖండ్ పర్యాటక అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో ప్రారంభమైన పైలట్ ప్రాజెక్టు. ఈ యాత్రలో పాల్గొనే భక్తులు ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్ నుంచి చైనా సరిహద్దుల్లోని లిపు లేఖ్ పాస్ వరకు రోడ్డు మార్గం ద్వారా చేరుకోవచ్చు.అక్కడి నుంచి కైలాస పర్వతం 97 కి.మీ. పరమ శివుడు నివాసముంటాడని విశ్వసించే చోటు కైలాస పర్వతం. ఈ యాత్ర లిపు సరస్సు గుండా 1981లో మొదలైంది. కరోనా కారణంగా 2020లో నిలిపివేశారు. అయితే ఈ సంవత్సరం కేవలం 60 మందిని మాత్రమే యాత్రకు అనుమతిస్తారు. వీరిని నాలుగు బృందాలుగా విభజిస్తారు. 55 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలి.

## నేను వివరణ ఇవ్వకుండానే విజిలెన్స్ విచారణ పూర్తి చేశారు



ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు, నిధుల దుర్వినియోగం ఆరోపణలతో తనపై విచారణ జరుపుతున్నారని పిటిషన్ లో తెలిపారు. తాను తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ అడిగారని... తనపై ఏ ఆరోపణలు ఉన్నాయో చెప్పాలని, వాటికి సంబంధించిన ఫైళ్లు ఇవ్వాలని కోరినా ఆయన స్పందించలేదని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. తాను వివరణ ఇవ్వకుండానే విచారణను పూర్తి చేశారని తెలిపారు.టీటీడీకి సంబంధించిన వ్యవహారాల్లో విచారణ జరిపే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగంకు లేదని అన్నారు. టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని... టీటీడీ అంతర్గత వ్యవహారాలను విచారించేందుకు సొంత విజిలెన్స్ విభాగం ఉందని చెప్పారు. అందువల్ల రాష్ట్ర విజిలెన్స్ విచారణ ప్రక్రియను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును కోరారు. ఏపీ చీఫ్ సెక్రటరీ, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, టీటీడీ ఈవో, విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్, ఎస్పీలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్ పై హైకోర్టు సోమవారం విచారణ జరపనుంది.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి పొన్నం



ఈ సందర్భంగా మంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంచల్ గూడలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంత్రి పొన్నం పరిశీలించారు. మంత్రితో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తదితర ఉన్నతాధికారులు ఉన్నారు.కాగా, రేవంత్ సర్కార్ త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు విధివిధానాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఆ దిశగానే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీమ్‌కు అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రజా పాలనలో ఇంటి కోసం దాదాపు 82 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అర్బన్ పరిధిలో 23.5 లక్షలు, రూరల్‌లో 58.5 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు.

## 9వ సారి అమెరికా పర్యటనకు ప్రధాని మోదీ

ఈ పర్యటనలో ప్రధాని మోదీ క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. పలు ద్వైపాక్షిక సమావేశాల్లో ప్రధాని పాల్గొననున్నారు. ఈ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఇలా అన్నారు."ఈరోజు నేను అమెరికా అధ్యక్షుడు బైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో నిర్వహించే క్వాడ్ సమ్మిట్‌కు హాజరుకావాలని, న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భవిష్యత్తు శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగించడానికి ఎదురుచూస్తున్నాను. ఈ క్రమంలో మూడు రోజుల అమెరికా పర్యటనకు వెళ్తున్నాను. క్వాడ్ సమ్మిట్‌లో నా సహచరులు ప్రెసిడెంట్ బైడెన్, ప్రధాన మంత్రి అల్బనీస్, ప్రైమ్ మినిస్టర్ కిషిడా సహా పలువురిని కలుస్తాను".

### 9వ సారి అమెరికా పర్యటన

ప్రధానమంత్రిగా ప్రధాని మోదీ ఇప్పటివరకు 8 సార్లు అమెరికాను సందర్శించారు. ఇప్పుడు తన తొమ్మిదవ పర్యటనలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 21న డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరగనున్న క్వాడ్ లీడర్‌ల ఆరో సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆతిథ్యం ఇస్తున్నారు. మూడు రోజుల



పర్యటనలో భాగంగా.. భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా బయల్దేరారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆధ్వర్యంలో విల్మింగ్టన్‌లో జరగనున్న నాలుగో క్వాడ్ సదస్సుకు మోదీ హాజరవుతారు. అంతకంటే ముందు.. ఓ సందేశం విడుదల చేశారాయన. 'ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం క్వాడ్ పాటుపడుతోంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షతన జరిగే క్వాడ్ సమావేశం పాల్గొనబోతున్నా. అలాగే.. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఫ్యూచర్ సమ్మిట్‌లో ప్రసంగం ఉండనుంది" అని ప్రకటన విడుదల చేశారాయన. మరోవైపు.. ప్రధాని మోదీ వివిధ సంస్థల సీఈవోలతోనూ భేటీ కానున్నారు.

## ఆ విషయం డైవర్ట్ చేసేందుకు
# విజయసాయిరెడ్డి ట్వీట్లు

తప్పుడు లెక్కలు రాసినందుకు నువ్వు(విజయసాయిరెడ్డి) 16నెలలపాటు జైలులో ఉన్నావు. అలాంటి నువ్వు మాకు నీతులు చెబుతావా?. వైసీపీ అధినేత జగన్‌కు జైలులో రూమ్ మేట్‌వి. అందుకే నీకు రాజ్యసభ సీటు ఇచ్చారు. శాంతి నివాసంలో కూర్చుని ట్విటర్‌లో పోస్టులు పెట్టడం కాదు. దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలి. వరద విపత్తుకు స్పందించి రూ.350కోట్లు సిఎం రిలీఫ్ పండ్‌కు విరాళాలు వచ్చాయి. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు పెద్దఎత్తున ముందుకు వచ్చారు. జగన్ అధికారంలో ఉంటే మిమ్మల్ని నమ్మి ఎవరైనా రూపాయైనా ఇచ్చేవాళ్లా? మీరు దొంగలు కాదు.. గజ దొంగలు. అందుకే ఎవరూ నమ్మడం లేదు.

జగన్‌కు బోడి గుండు..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని 151స్థానాల నుంచి 11సీట్లకు ప్రజలు పరిమితం చేసినా సిగ్గు రావడం లేదు. నీతోపాటు దేవినేని అవినాశ్, కొడాలి నాని, పేర్ని నాని వంటి నేతల్ని ఏ పార్టీ చేర్చుకోదు. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర చేసే ముందు, ఆ తర్వాత టీడీపీకి ఎంత గ్రాఫ్ పెరిగిందో తెలుసుకో. టీడీపీలో చంద్రబాబు తర్వాత లోకేశ్ నాయకత్వంలో పని చేసేందుకు క్యాడర్ సిద్ధంగా ఉంది. నీతోపాటు మీ పార్టీ అధినేత జగన్, మరికొంతమంది వైసీపీ నేతలు త్వరలో జైలుకు వెళ్తారు. లోకేశ్ సీనియర్లపై గుర్రుగా ఉన్నారని ఎవరైనా నీకొచ్చి చెప్పారా?. నువ్వు గుంట నక్కవి.. నీకు లోకేశ్ గురించి మాట్లాడే కనీస అర్హత లేదు. అవినీతికి ఆమడ దూరంలో ఉండే వ్యక్తి లోకేశ్. ఎక్కడైనా అవినీతి చేసి దోచుకునే వ్యక్తి జగన్. ఆ 11స్థానాలూ ఇవ్వకుండా ఉండాల్సిందని ఇప్పుడు ఏపీ ప్రజలు భావిస్తున్నారు. క్షవరం అయితే గానీ వివరం రాదని పెద్దలు చెప్పినట్లు.. ప్రజలు జగన్‌కు బోడి గుండు కొట్టారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ప్రజల మధ్యకు, మీడియా ముందుకు రాని జగన్ ఇప్పుడు వస్తున్నారు.

చిప్పకూడుకు సిద్ధంగా ఉండు..

వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కలిసి నడిచినప్పుడు విజయసాయిరెడ్డి ఎక్కడ ఉన్నారు. అలాంటి సీనియర్లు జగన్‌ను ఛీ కొట్టి బయటకు వెళ్లిపోతున్నా.. మీకు మాత్రం సిగ్గు రావడం లేదు. ఏపీలో వైసీపీ కథ ముగిసింది. 11మంది ఎమ్మెల్యేల్లో 10మంది టీడీపీ వైపు చూస్తున్నారు. విజయసాయిరెడ్డి.. నీకు సవాల్ చేస్తున్నా. ట్వీట్లు కాదు.. దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి బహిరంగ చర్చకు రా. మీరు చేసిన దాడులు, దారుణాలపై జైలుకు వెళ్లేందుకు సమయం దగ్గర పడింది.

# గిరిజన గూడెంలో వైద్య శిబిరం



**యర్రగొండపాలెం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**యర్రగొండపాలెం మండలంలోని బిళ్లగొంది. పోతురాజు పెంట గిరిజన గూడేల్లో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. గర్భిణీలు, చిన్నారులకు వ్యాక్సిన్లు వేశారు. రక్తహీనతతో బాధ నడే వారికి ఐరన్ మాత్రలు, టానిక్ లు, ప్రొటీన్ పౌడర్లు అందజేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి జ్వర పీడితుల సర్వే నిర్వహించారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్వె కోరికమ్మ, ఏఎన్ఎంలు నాగలక్ష్మి రవణమ్మ, వైద్య సిబ్బంది నలగాటి వెంకట్రామయ్య నాయుడు, అంకమ్మ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం.




**యర్రగొండపాలెం,( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**యర్రగొండపాలెం పట్టణం లో సుష్మిత ఆర్థో ట్రామా కేర్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో 22-9-24 ఆదివారం నాడు పట్టణంలోని వైష్ణవి గార్డెన్స్ నందు గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, నియోజకవర్గం లోని ఆర్ ఎం పి లు, పి ఎం పి లు అందరూ పాల్గొనాలని డా.లక్ష్మయ్య తెలిపారు.

# సర్వసిద్ది పి.హెచ్.సి పరిధిలో
# స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



**యస్ రాయవరం మండలం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** మండలంలో సర్వసిద్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల అన్ని గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.ఎస్.వి.కె .బాలాజీ ఆదేశాలు మేరకు "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం సందర్భంగా పి.హెచ్.సి ఆవరణలో మరియు విలేజ్ హెల్త్ %డ% వెల్నెస్ సెంటర్ ఆవరణ ల్లో ,సచివాలయం ల అవరణల్లో పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి. టి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ,పి.హెచ్.ఎన్..ఎం.రత్నసఖీ ,హెల్త్ విజిటర్ వై.సూర్యకుమారి ,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ , ఫార్మా సిస్ట్.. రీటా రత్నం ,ల్యాబ్ టెక్నీషియన్.. ఇందల హరినాథ్, ఆఫీసు అసిస్టెంట్ ..షేక్ భాషా,ఇతర ఆసుపత్రి సిబ్బంది అలాగే అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ సెక్రటరీ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురజాడ రచనలు సమాజానికి మేలుకొలుపు.



**యస్ రాయవరం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**మహాకవి గురజాడ రచనలు సమాజానికి మేలుకొలుపులని గురజాడ పౌండేషన్ అధ్యక్షులు కర్రి వెంకటేశ్వర రావూ మాష్టారు అన్నారు. శనివారం ఉదయం గురజాడ జన్మస్థలమైన యస్ రాయవరం ప్రధాన కూడలిలో నున్న గురజాడ కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట ఇంఛార్జ్ కంబాల జోగులు పౌండేషన్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గురజాడ జన్మస్థలమైన గ్రామంలో జన్మించడం పూర్వ జన్మసుకృతమన్నారు. ఆనాటి తరంలో రచించిన కన్యాశుల్కం ఎన్ని తరాలకైన వర్తించేలా రచించడం ఆయనకే సొంతమన్నారు. వారి రచనల స్ఫూర్తి సమాజంలో నేడు కనిపిస్తున్న వరకట్న సమస్యలను ప్రతిబింబిస్తుందన్నారు. సమాజ అభ్యున్నతికి గురజాడ చేసిన సేవలను మనమంతా స్పూర్తిగా తీసుకుని వారి అడుగు జాడలలో మెలగుదామని సూచించారు. ఈ సంధర్భంగా శుక్రవారం రాత్రి భరతనాట్య ప్రదర్శన వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కార్యదర్శి బొలిశెట్టి గోవిందరావు,యంపిపి కోన లోవలక్ష్మి, మాజీ సర్పంచ్ కందుల వేంకటేశ్వరరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం,లక్కోజు ఆదిమూర్తి, ఉపాధ్యాయులు సత్యన్నారాయణ గ్రామస్థులు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ప్రయోగశాల వైజ్ఞానిక ప్రదర్శన

**ఎస్ రాయవరం మండలం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దార్లపూడిలో జరుగుతున్న అటల్ టింకరింగ్ ప్రయోగశాల లో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన కు హాజరైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు విద్యార్థులు. జీవశాస్త్ర ఉపాధ్యాయిని సుబ్రహ్మణ్యేశ్వరి వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైజ్ఞానిక యాత్రలో శాస్త్ర సాంకేతికపరమైన అంశాలు నేర్చుకున్నారని విద్యార్థులు పూర్తి సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి శాస్త్ర సాంకేతికత ఎంతో అవసరం అని సందేశం ఇచ్చారు



# కొయ్యూరులో
# "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం




## టిడిపి నేత "తోట దొరబాబు" బిజెపి నేత "మేడిపోయిన చక్రధరరావు" (చిన్న)

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 21 :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వము కార్యక్రమం మండల కేంద్రమైన కొయ్యూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు బిజెపి పార్టీ నేత మేడిపోయిన చక్రధరరావు ( చిన్న) మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే మెగా డీఎస్సీ ప్రకటించారని అదేవిధంగా అవ్వదా తలకు ఒకేసారి వెయ్యి రూపా యలు పెంచి 4000 రూపా యలు పెన్షన్ పంపిణీ చేస్తున్నారని వారు అన్నారు రాబోయే కాలంలో ఎన్నికల ముందు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని టిని ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వము సిద్ధంగా ఉందని వారు అన్నారు దీపావళి నుండి మహిళలకు ఉచిత వంట గ్యాస్ పంపిణీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు వైస్ సర్పంచు తోట విఘ్నేశ్వరి మేడి బోయిన సత్తిబాబు వార్డు మెంబర్లు మాకాడ బూరుగులయ్య మాట్లాడ రామకృష్ణ వజ్రపు రమణ గేదెల భాస్కరరావు అని శెట్టి నాగేశ్వరరావు జీలకర్ర శ్రీను బుద్దరాళ్ల పండు గాలి దేవుడు ససివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో వంద రోజుల్లో
# 100 కార్యక్రమాలు అమలు



## మండల ఎస్టీసెల్ కార్యదర్శి" జంపా వెంకటరమణ"

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 21 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల్లో 100కు పైగా కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండలంలో బట్ట పనుకుల గ్రామంలో ఎస్ కోటేశ్వరరావు ఉలం జయశ్రీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా జంపా వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వము ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16 437 ప్రకటించడంతో నిరుద్యోగుల్లో కొత్త ఉత్సాహం నింపిందని ఆయన అన్నారు అవ్వ తాతలకు ఎన్నికలు ముందు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి 4000 ఇస్తున్న ప్రభుత్వం అని అన్నారు గత ప్రభుత్వ లాగా విడతల వారీగా పంపిణీ చేయలేదని ఈ సందర్భంగా తెలిపారు గత ప్రభుత్వము రైతులకు ధాన్యం కొనుగోలు డబ్బులు బకాయిలు పడితే వాటికి నేరుగా రైతులకు కూటమి ప్రభుత్వము అందించిందన్నారు పేదలు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించి మంచి ప్రభుత్వం అనిపించుకుందన్నారు పంచాయతీలకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వము అలాగే రైతుల పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసిందన్నారు ఇలా వంద రోజుల్లోనే వంద మంచి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు విదేశీ విద్యకు కూడా నాది ప్రభుత్వం బకాయిలు పెడితే ఆ నిధులు కూడా విడుదల చేసిందని తెలిపారు ప్రభుత్వము అనేక సంక్షోభంలో ఉండి కూడా సంక్షేమ సృష్టించడం చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు

# వంతల గ్రామంలో
# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.



**జి మాడుగుల( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా 6 రోజులపాటు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి నాయకులు అధికారులు ప్రజలకు వివరిస్తున్నారు. శనివారం మండలంలోని వంతాల పంచాయతీ కేంద్రం లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి హాజరయ్యారు. . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు చేసిన అభివృద్ధిని మరొకసారి గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం కూడా పంచాయతీ స్థాయి నుండి నిధులు కేటాయిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తాదని, వంద రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహిస్తూ, వైసిపి ప్రభుత్వం లోటు బడ్జెట్ను కూడా సరిదిద్దు, రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తుంది కాబట్టి ఈ ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. కాబట్టి ఈరోజు గత వైసిపి పాలనకు 11 మార్కులు వేసి 164 సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిర్మించారు అన్నారు. అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన ఈ కూటమి ప్రభుత్వాన్ని నేడు ఇది మంచి ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో, భూమి ఎక్కువగా ఉందని, ఫోర్ వీలర్ వాహనాలు, ఉన్నాయని వివిధ రకాల సాకులతో కొంతమందికి పెన్షన్ నిలుపుదల చేశారు. అర్హులైన ఆ పెన్షన్ దారులకు మరల కూటమి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడానికి పెన్షన్ దారులను గుర్తించమని అధికారులకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జా చేశాయని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. ఈ యొక్క సమావేశంలోఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి, తెదేపా రాష్ట్ర కార్యదర్శిలు కిల్లు. వెంకట రమేష్ నాయుడు కొట్టగుల్లి. సుబ్బారావు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శికోడా . వెంకట సురేష్ కుమార్ ఎంపీపీ కళ్యాణి, తెదేపా నాయకులు బొర్రా నాగరాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండలరావు,కుముదు కళ్యాణం, సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య జిమాడుగుల యూనిట్ ఇంచార్జ్ ఎం నారాయణ రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి బోరుకు మరమ్మతులు చేసిన టిడిపి నేత ఆమూరు" రాజు బాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంక్ ను మరమ్మతులు చేపట్టడంతో మంచినీటికి ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో తీగల మెట్ట గ్రామానికి చెందిన టిడిపి నేత ఆమూరు రాజబాబు స్వయంగా మంచినీటి బోరును మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చారు .వివరాలు ఇలా ఉన్నాయి మండలంలో బట్ట పనుకుల పంచాయతీ తీగల మెట్ట గ్రామంలో మంచినీటి ట్యాంక్ మరమ్మతులు గురై వాటర్ లీకేజ్ అవుతున్న కారణంగా వాటికి మరమ్మత్తులు చేపడుతున్నారు దీంతో గ్రామంలో ఉన్న ప్రజలందరూ మంచినీటికి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో అనేక ఏళ్లుగా వినియోగంలో లేని మంచినీటి బోరును మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చారు దీంతో గ్రామంలో మంచి ట్యాంక్ మరమత్తులో ఉన్నప్పటికీ మంచినీటికి ఇబ్బంది తలెత్తడం లేదని గ్రామస్తులు తెలిపారు .అలాగే ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే భావం లేకుండా గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడకూడదని మంచినీటి బోరును మరమ్మతులు చేపట్టిన ఆమూరు రాజు బాబును గ్రామస్తులు పలువురు అభినందించారు

# నరాజముల తండా గ్రామములో
# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**పుల్లలచెరువు ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**పుల్లలచెరువులోని నరాజముల తండా గ్రామములోని ప్రభుత్వనికి 100 రోజులు అయిన కార్యక్రమంలో ఈ ప్రభుత్వంలో చేసిన మంచి పనుల గురించి వివరిస్తూన్న ప్రతి ఇంటికి పోస్టులు అతికిస్తూ ప్రతిష్ట నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం అని (100రోజుల పరిపాలన )గ్రామ సభ జరుగును ఈ కార్యక్రమంలో ఒకే సారి అవ్వతాతలకు పింఛన్ 4000రూపాయలు వికలాంగుల 6000రూపాయలు చేసిన ఘనత మన ప్రభుత్వనిది డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత కూడ యన్. డి. ఎ. ప్రభుత్వంనిది ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సేవ్యానాయక్, గోపాల్, కూటమినాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రమదానం తో బడి
# పరిసరాలు పరిశుభ్రత.




**జి.మాడుగుల ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ ఆదేశాల మేరకు శనివారం మండలంలో పలు పాఠశాలలో శ్రమదానం తో బడి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం ఏ. టి. డబ్ల్యు ఓ. తిరుపాల్ ప్రారంభించారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కొక్కిరాపల్లి బాలికల పాఠశాల లో జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు.శ్రమ దానం తో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు.

# గర్భిణీలకు బాలింతలకు
# పోషకాహారం కోసం ఆ అగాహన.



**జి మాడుగుల( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**మండలంలో ఉన్న గర్భిణీలకు బాలింతలకు ?1000 ఎలా తీసుకోవాలని దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి తెలిపారు. శనివారం మండలంలోని బందవీధి సెక్టారు గన్నేరు పుట్టు అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలు, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు తీసుకోవలసిన పోషకాహారం మరియు జాగ్రత్తలు, 1000 రోజుల పోషణ గురించి, బాల్యవివాహాలు, వల్ల కలిగే నష్టాల పై తల్లులకు అవగాహన కల్పించారు . సామూహిక సీమంతాలు,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సెక్టార్ సూపర్వైజర్ లు %వా%.సత్యవతి, %వా%.విజయలక్ష్మి ,ఎం లక్ష్మి,%ణ%.పద్మావతి ,లక్ష్మీ మణికుమారి ,అంగన్వాడి కార్యకర్తలు జి. ఎం. ఎస్. కే. ఆశ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



**యర్రగొండపాలెం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 ::**విజయవాడ వరద బాధితుల సహాయార్థం యర్రగొండపాలెంలో జరిగిన ఒక కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు పలువురు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు చిట్టేల వెంగళరెడ్డి రూ.50 వేలు, మురారిపల్లి టిడిపి నాయకులు రూ. 50 వేలు, వై కొత్తపల్లి టిడిపి నాయకులు పేరం రమణారెడ్డి రూ.50 వేలు, గురిజేపల్లి టిడిపి నాయకులు కందుల నారాయణరెడ్డి రూ.50 వేలు, పుల్లలచెరువు మండలం ఐటివరం టిడిపి నాయకులు రూ. 50 వేలు, సిద్దెనపాలెం టిడిపి నాయకులు సోమేపల్లి సుబ్బారావు రూ. 20 వేలు, చీదెళ్ల నాగేశ్వరరావు రూ.10 వేలు అందజేశారు. ఈ సంధర్భంగా వరద బాధితుల సహాయార్థం చెక్కులు అందజేసిన వారికి ఎరిక్షన్బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి యనుముల నాగేశ్వరరావు, టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్రెడ్డి, నాయకులు కామేపల్లిల వెంకటేశ్వర్లు,చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, కాకర్ల కోటయ్య, చీదెళ్ల నాగేశ్వరరావు, మస్తాన్ వలి, చేదురి కిశోర్, తెలుగు యువత నాయకులు షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి వారా నూకరాజును

# పరామర్శించిన వైసిపి నాయకులు

ఎంపీపీ "బడుగు రమేష్ బాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 21** : అనారోగ్యంతో బాధపడుతు విశాఖపట్నంలో చికిత్స పొంది కోలుకొనిఇంటికి తిరిగి వచ్చిన జడ్పిటిసి వారా నూకరాజును కొయ్యూరు వైసిపి పార్టీ నాయకులు ఆయన స్వగ్రామమైన చిట్టింపాడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు మాట్లాడుతూ జడ్పిటిసి యొక్క ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన ఆరోగ్యంగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వారు అన్నారు. పరామర్శించిన వారిలో వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు దాడి సత్యనారాయణ చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జైతి రాజులమ్మ బంగారంపేట సర్పంచ్ కురుజు పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు

## పి.మాకవరం, డౌనురు ఆశ్రమ పాఠశాలలో

# "శ్రమదానంతో పరిశుభ్రత" కార్యక్రమం

ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 21** : పాలేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మండలంలో పి మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ను,డౌనురు బాలుర ఆశ్రమ పాఠశాలలో శ్రమదానంతో పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు.డౌనురు ఆశ్రమ బాలుర పాఠశాలలో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి క్రాంతి కుమార్ మాట్లాడుతూ పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకత తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో తరగతి గదులు, వంటశాల ,భోజనశాల, ఆట స్థలం వంటివి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ప్రభుదాస్ దేవేశ్వరరావు హెచ్ డబ్ల్యూ ఓ హరి దేవ్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు

# మేము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

ఎమ్మెల్యే ఆనందరావు...



**అల్లవరం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21** :అల్లవరం మండలం దేవగుప్తం గ్రామపంచాయతీ మంచి ప్రభు త్వం వంద రోజులు కార్య క్రమాన్ని శాసనసభ్యులు ఆనందరావు ఆధ్వర్యంలో దేవగుప్తం జడ్పీహెచ్ హై స్కూల్ లో కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ఆనందరావు మాట్లాడు తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ సంక్షోభాన్ని ఎదురీడి ప్రజలకు అవసరమైన పనులు తీర్చాలని మనం చేసే ప్రతి వాగ్దానం నెరవేరుస్తామని కంఠాపదంగా చెప్పారు. త్వరలో పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు భూమి,స్థలాలు ఇవ్వడం జరు గుతుందని గృహనిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు దీపావళి రోజున ప్రతి మహిళ కు ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేస్తారని మేము పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అతి త్వరలోనే నెరవేరుస్తామని ఆనందరావు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ల రమణ బాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, అల్లవరం మండల ప్రెసిడెంట్ దెందుకూరి సత్తిబాబురాజు, గ్రామ సర్పంచ్ సాధనాల వెంకటరావు,ఎంపిడిఓ. బి. కృష్ణమోహన్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రావు,ఎమ్మార్వో బి నరసింహా రావు,సెక్రటరీ పిల్లి శ్రీనివాస్, జనసేన నాయకులు కంకిపాటి వీరబాబు,పోలిశెట్టి బాబులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గంధములో శ్రీరంగాపురం..

- దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన ప్రజలు..

- పట్టించుకోని అధికారులు.. పాలకులు







**వెల్దుర్తి సెప్టెంబర్ 21 (అఖండ భూమి)** : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో దుర్గంధంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఎటు చూసినా మురికి కాలువలు రోడ్డుపైకి ఎక్కి ప్రవహిస్తున్నాయి.. దీంతో రోడ్డు మీద నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన గ్రామ ప్రజలు పడుతున్నారు. గ్రామంలో గ్రీన్ అంబాసిడర్లతో సంబంధిత అధికారులు సక్రమంగా పనిచేయించక పోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం నుండి పంట పొలాలకు పోయేందుకు రహదారులు సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్న తీరు వెలుగుచూస్తున్నాయి. సంబంధిత అధికారులు పంట పొలాలకు వెళ్లే రహదారులను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు చేయించి రహదారి కష్టాలు తీర్చాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ పనులు నిర్వహించి ప్రజల కష్టాలను తీర్చాలని పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ప్రజాదర్బార్ కార్యక్రమంలో సదరు అధికారులపై ఫిర్యాదు చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం.కూటమి ప్రభుత్వం

# ఏర్పడిన 100 రోజుల్లోనే ప్రజలు మెచ్చిన పాలన

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు.

**యర్రగొండపాలెం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 ::** అఖండ భూమి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు ఉపయోగపడే మంచి ప్రభుత్వమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం ఎన్నో రెట్లు మేలన్నారు. పింఛనదారులకు వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీకి నాలుగు సంవత్సరాలు పట్టిందన్నారు.అదే తమ ప్రభుత్వంలో ఒకే సారి రూ.వెయ్యి పెంచడంతో పాటు ప్రభుత్వం మాట ఇచ్చినప్పటి నుంచి రూ.4 వేలు పింఛను ఇచ్చిన ఘనత ఎక్కడా లేదన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉ పాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా టీడీపీ ప్రభుత్వం వంద రోజుల్లో ఏమి చేసింది. భవిష్యత్తులో ఏమేమి హామీలు నెరవేర్చబోతోంది అనే విషయాలను




మండల వ్యాప్తంగా గడప గడపకు వెళ్లి టీడీపీ వాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది ప్రజలకు వివరించాలన్నారు.డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచుతూ వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.రూ.15 కోట్లతో రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు.ఎస్సి బాలుర వసతి గృహానికి రూ. మూడు కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.అలాగే దోర్నాల, యర్రగొండపాలెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా పలువురు సమస్యలపై అర్జీలు అందజేశారు.ముందుగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవో బివిఎన్ సాయికుమార్, ఎంపిడివో వైవి నాగేశ్వర ప్రసాద్,బిజెపి నియోజకవర్గ ఇంచార్జి యనుముల నాగేశ్వరరావు,టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ఈఓఆర్డి ఈదుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు,చిట్టేల వెంగళరెడ్డి, షేక్ మస్తాన్ వలి, చేదురి కిషోర్, తెలుగు యువత నాయకులు షేక్ వలి,మంత్రు నాయక్,కాకర్ల కోటయ్య, చీదెళ్ల నాగేశ్వరరావు, దొంతా వెంకట్రావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి.




**యర్రగొండపాలెం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21** :యర్రగొండపాలెం పట్టణంలోని ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప్పలపాటి యేసేబు ఆధ్వర్యంలో కాలనీ వాసులు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు వినతి పత్రం అందజేశారు. శనివారం మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గూడూరి ఎరిక్షన్ బాబు ఎస్టీ కాలనీలో ఇంటింటికి తిరిగారు. సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజలలకు అంద జేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భ ంగా ఎరిక్షన్ బాబుతో కాలనీ వాసులు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో వివిధ వర్గాలకు చెందిన 250 కుటుంబాల వారు నివసిస్తు న్నామని తెలిపారు. మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాల నుంచి తమ కాలనీకి హిందూ శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డీప్ బోరు నుంచి పంచాయితీ వారు నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లుల చెప్పారు. అయితే వర్షం పడిన ప్పుడల్లా నాలుగైదు రోజులు పాటు నీరు కలుషితమై దుర్వాసన కొడుతూ వాడుకోవడానికి వీలు లేకుండా ఇబ్బంది పడుతున్నా మన్నారు. ప్రత్యామ్నాయ నీటి మార్గం లేకపోవడంతో ఆ నీటినే వాడుకుంటూ గజ్జి, తామర తదితర చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో డీప్ బోరును ఏర్పాటు చేసి ఎస్టీ కాలనీ వాసులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎరిక్షన్ బాబు త్వరలోనే డీప్ బోరును ఏర్పాటు చేసి కాలనీ వాసుల నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి యనుముల నాగేశ్వరావు, టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు,ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, కాకర్ల కోటయ్య, చీదెళ్ల నాగేశ్వరరావు, మస్తాన్ వలి, చేదురి కిశోర్ తెలుగు యువత నాయకులు షేక్ వలి, తో పాటు ఎస్టీ కాలనీ వాసులు షేక్ ఖాసిం, వెంకట్రావు గౌడ్, ఖాసింపీరా, శ్రీను, మురళి, నాగూర్, జాని, బుజ్జమ్మ, షమీముల్లా, ఫాతిమా, హుస్సేన్ బీ, కాసింబి,తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ ఎక్కుడండి

# కూటమి నాయకులు!

### వందరోజుల పాలనలో ఒరిగింది ఏమిలేదు!

ఎంపిపి "బడుగు రమేష్ బాబు"




**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 21** : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వము అమలు చేయకుండా గత వైసిపి ప్రభుత్వం కార్యక్రమాలు చేయడం విడ్డూరంగా ఉందని ఎంపీపీ బడుగు రమేష్ ఆరోపించారు. సూపర్ సిక్స్ సెవెన్ సిక్స్ అంటూ అబద్ధ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వము ప్రజలను పూర్తిగా మోసం చేసింది అన్నారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత పంట భీమా అని నిరుద్యోగులకు నిరుద్యోగు భృతి సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు విద్యుత్తు డీజిల్ రేట్లు తగ్గింపు అద్దం లాంటి రోడ్లు ఉచిత ఇసుక నగడిఎస్ అని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కారని విమర్శించారు ప్రభుత్వ పాఠశాలలో ఆసుపత్రులు వ్యవసాయ రంగాలను కూటమి ప్రభుత్వము పూర్తిగా నిర్వీర్యం చేయడమే కాకుండా అధికారం చేపట్టిన నుండి ఇప్పటివరకు శాంతి భద్రతలను కాపాడుకోవడంలో విఫలమ య్యారని ఎద్దేవా చేశారు అంతేకాకుండా కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ గ్రామ సచివాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించమనడం మరి విడ్డురంగా ఉందన్నారు వాలంటీర్లకు అధికారంలోకి వచ్చిన వెంటనే నెలకు పదివేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ప్రసాదం చేసి ఇప్పటివరకు వారిని పట్టించుకోకపోవడం మోసం చేయడం కాదని విమర్శించారు ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు బృందం ఎక్కడైనా పిల్లలు కనిపిస్తే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చొప్పున ప్రతి మహిళకు 18000 ఇస్తామంటూ మీకు సంతోషమేనా అనే వారిని గుర్తు చేశారు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు రైతులకు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వకపోవడం రైతులు రోడ్డును పడ్డారని ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ విమర్శించారు.

# ఇళ్ళు మంజూరు, బిల్లులు హాంఫట్



- లబ్ధిదారు పేరిట ఇల్లు మంజూరు.
- ఒక పేమేంట్ లబ్ధిదారు పేరిట చెల్లింపు.
- రెండో పేమేంటు నుండి లబ్ధిదారు పేరున వేరొకరికి చెల్లింపుకీలక సూత్రధారి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖైజర్ అంటూ ఆరోపణ.
- ఒకే వ్యక్తి రెండు ఉద్యోగాలు. ఇంజనీరింగ్ అసిస్టెంటు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ గా బాధ్యతలు.
- న్యాయం చేయాలంటూ స్థానిక విలేఖరులకు సమాచారం.

**యస్ రాయవరం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21** :మండలంలోని లింగరాజుపాలెం గ్రామానికి చెందిన దళిత మహిళ కశింకోట దుర్గ భర్త నాగుకు గత ప్రభుత్వం గృహం మంజూరు చేసింది. గ్రామంలోని సర్వే నెంబరు 237 లో ప్లాట్ నెంబరు 59గా కేటాయించింది. ఇంటి నిర్మాణం చేపట్టినపుడు ప్రభుత్వం నలభై వేల రూపాయలు నగదు,మూడు ట్రాక్టర్ల ఇసుక,ఇనుము, నలభై బస్తాలు, ఇనుప గుమ్మాలు, కిటికీలు ఇచ్చారని కశింకోట దుర్గ తెలిపింది. తరువాత తనకు రావలసిన మొత్తాన్ని అదే గ్రామానికి చెందిన తనపేరునే ఉన్న మరొక మహిళ కశింకోట దుర్గ భర్త శంకర్ అనే మహిళకు తన కమీషన్ల కోసం ఇంజనీరింగ్ అసిస్టెంట ఖైజరు మార్పిడి చేసి తనకు రావలసిన మొత్తాన్ని హాంఫట్ చేశారన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన ఫలితం శూన్యమన్నారు. ఈ విషయంలో కీలకంగా వ్యవహరించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖైజర్ ఇదే గ్రామంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా కూడా పని చేస్తున్నాడని ఆరోపించారు. పేమెంటు ఇస్తే ఇల్లు కట్టుకుందామను కుంటున్నానని అసలు ఇల్లు మంజూరు కాని మహిళలకు పేమెంట్ చేయడం పట్ల అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకపోవడంతో స్థానిక విలేఖరులకు తన గోడు వెళ్ళడించుకుంటున్నామన్నారు. అధికారులు తక్షణం స్పందించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై విచారణ జరిపి తగు న్యాయం చేయవలసిందిగా బాధితురాలు దుర్గ కోరుచున్నది.

## మంచి ప్రభుత్వం - ప్రజా ప్రభుత్వం





**నక్కపల్లి మండలం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21** :అనకాపల్లి జిల్లా,పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో రమణయ్య పేట గ్రామంలో హెూం మినిస్టర్ వంగలపూడి అనిత ఆదేశాలతో కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ పనులను ప్రజలకు వివరిస్తూ వచ్చిన మొదటి నెలలోనే మెగా డీఎస్సీ,5 రూపాయలకే అన్నా కేంటీన్ ద్వారా భోజనం,ఒకేసారి 1000 రూపాయలు పెన్షన్ పెంచడం,లాండ్ టైటిలింగ్ ఆక్ట్ రద్దు,1వ తేదిన ఉద్యోగస్తులకు జీతాలు చెల్లించడం,వరదలతో అతలాకుతలం అయిన విజయవాడలో 10 రోజులు తిండి,నిద్రాహారాలు మాని బస్ లోనే ఉంటూ ప్రజలను కాపాడడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలు మెప్పు పొందిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ వైబోయిన రమణ,చినదొడ్డిగల్లు మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు, పాయకరావు పేట టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు కర్రి ఆంజనేయులు, రమణయ్య పేట టీడీపీ గ్రామ అధ్యక్షులు కంఠం చిట్టిబాబు, జనసేన గ్రామ అధ్యక్షులు కశిరెడ్డి ఆదినారాయణ, ఉద్దండపురం టీడీపీ గ్రామ అధ్యక్షులు తుమ్మల వెంకటరమణ, జనసేన నాయకులు తుమ్మల శ్యామ్ కుమార్, గుల్లిపాడు గ్రామ అధ్యక్షులు సోము,నక్కపల్లి ఐటీడీపీ ఇంచార్జి గంట్యాడ రమేష్,గరగా రాజేష్,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 22-09-2024

# అద్దె భవనాల్లో విద్యార్థినీల ఇబ్బందులు

- నూతన భవనాన్ని ఏర్పాటు చేయండి..
- మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలకు వసతులు లేక ఇబ్బందులు..
- విద్యార్థి సంఘాలు డిమాండ్..





**వెల్దుర్తి సెప్టెంబర్ 21 (అఖండ భూమి) :** వెల్దుర్తి పట్టణం నందు మహాత్మ జ్యోతిరావు పూలే భవనం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినీలు. వసతులు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్న వైనం వెలుగు చూస్తోంది. విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థినీలను కలుసుకునేందుకు వస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. అద్దె భవనాలలో వసతులు సక్రమంగా లేకపోవడంతో మిన్నకుండి పోతున్న విద్యార్థులు. పాఠశాలలో విద్యార్థినిలు దాదాపు 580 మంది విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థినీలకు నీటి సౌకర్యం పుష్కలంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. విద్యార్థినీలకు ఆట స్థలం సక్రమంగా లేకపోవడంతో వ్యాయామ ఆటలు లేకపోవడంతో అనారోగ్యాలకు గురవుతున్నట్టు సమాచారం. నూతన భవనానికి స్థలము ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఇది మన మంచి ప్రభుత్వం.

### సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి.



**అల్లవరం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ అల్లవరం మండలం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ను సర్పంచ్ రొక్కాల విజయ లక్ష్మి ఇంటింటికి తిరిగి నిర్వ హించారు.ఈ వంద రోజులు పరిపాలనలో ప్రజలు చాలా సంతోషిస్తున్నారని పెన్షన్స్ తెల్లవారక ముందే ఇస్తున్నారని ఇంకా సూపర్ సిక్స్ అతి తొందరలోనే పథకాలు ను రిలీజ్ చేస్తారని సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జల్లి వెంకటే శ్వరరావు,సాధనాల శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు రొక్కాల నాగేశ్వరరావు,సచి వాలయ ఉద్యోగులు, పంచా యతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, పంచాయతీ సిబ్బంది తదితరులు పాలొగొన్నారు.

# ఘనంగా చొప్పెల్ల బాల గణపతి నిమజ్జన కార్యక్రమం.

### గంగమ్మ ఒడికి చేరిన గణపయ్య.



**ఆలమూరు ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో బాల గణపతి కమిటీ వారు 23 సంవత్సరాలుగా గణపతి నవరాత్రుళ్ళు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం విగ్రహం వైజాగ్ జిల్లా నుండి తీసుకురావడం, భారీగా లైటింగ్ పెట్టడం, బాలబాలికలచే సరస్వతి పూజ చేయించడం, ఉత్సవాల అనంతరం శనివారం భారీ ఊరేగింపు పెట్టి, డిజె సౌండ్స్ తో యువకుల కేరింతలు, డ్యాన్సులు, ఎంపిటీసి జాంపోలు నాగేశ్వర్రావు ఏర్పాటు చేసిన తీన్ మార్ డబ్బులతో ఊరేగింపు కార్యక్రమం బాగా జరిగినదని కమిటీ కుర్రాళ్ళు తెలిపారు. నవరాత్రుళ్ళు అనంతరం ఊరేగింపు తరువాత బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఉదయం నుండి సాయంకాలం వరకు ఊరేగింపు కార్యక్రమం ఆలమూరు పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగినది. ఊరేగింపులో పాల్గొన్న వారికి యర్రంశెట్టి పనసరామన్న కుటుంబసభ్యులు ఫుడ్ ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా బాల గణపతి కమిటీ కుర్రాళ్ళు మాట్లాడుతూ గణనాధుడి భారీ విగ్రహ దాతకు, స్వామివారికి భారీ లడ్డులు ఇచ్చిన దాతలకు, చందాలు ఇచ్చిన వారికి, నవరాత్రుళ్ళలో నిత్యం పూజలు చేసిన శివార్చకులకు, సరస్వతి పూజ రోజు బాలబాలికలకు పలకలు, బలపాలు, పుస్తకాలు, పెన్నులు ఇచ్చిన దాతలకు, స్వామివారికి ప్రసాదాలు పంపిన వారికి, ఉత్సవాలు, ఊరేగింపు ఘనంగా జరగడానికి సహకరించిన వారికి, లైటింగ్ వారికి, పోలీసు వారికి, ఊరేగింపు రోజు తీన్ మార్ బ్యాండు ఏర్పాటు చేసిన వారికి, ఫుడ్ ఏర్పాటు చేసిన అన్నదాతకు ప్రతీ ఒక్కరికి, అందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నామని కమిటీ కుర్రాళ్ళు అన్నారు.

# శ్రీవారి లడ్డూలు తయారీలో జంతువులు కొవ్వా




**అమలాపురం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**తిరుమల శ్రీవారి లడ్డు తయారీ లో జంతువుల కొవ్వు నుండి తీసిన నెయ్యిని వాడించి కోట్లా దిమంది శ్రీవారి భక్తుల మనో భావాలను గాయపరిచిన దోషు లను కఠినంగా శిక్షించాలని కోరుతూ అమలాపురం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక గాంధీ సెంటర్ గడియార స్తంభం వద్ద ఆర్యవైశ్యులు నిరసన కార్య క్రమం చేపట్టారు ఈ కార్య క్రమంలో సంఘ అధ్యక్షులు నంబూరి సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి నంబూరు నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్,ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన వీరన్న, కో చైర్మన్స్ నూలు శ్రీను,పచ్చిగోళ్ళ సోమరాజు,వరదా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం పిల్లలు ఇష్టం మేరకు అందించాలి.



### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద పాఠశాల ల విద్యార్థిని విద్యార్థులకు పోషక విలువలతో భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిధిలోని బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంప్రదాయాలు, విద్యా ర్థినీ,విద్యార్థుల ఇష్టా ఇష్టాలు, అభీష్టాలు ఆహార అలవాట్ల ప్రకారం భోజనం ఏర్పాట్లకై ప్రభుత్వం సంకల్పించిందన్నారు.పిల్లలందరూ ఇష్టపడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన ఏర్పా ట్లు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పోషకాహార లోపాన్ని నివారిం చడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు,పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో పలు మా ర్పులు వచ్చాయన్నారు .విద్యా బోధనతో పాటు పాఠశాల నిర్వహణ,వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్ ఇంప్రూవ్మెంట్, వాటర్ సదుపాయం, హ్యాండ్ వాష్ ప్రక్రియ వంటి అంశాలపై కూడా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న బడి భోజనం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు సిలబస్ ఏ మేరకు పూర్తయింది ఆరా తీసి, లైబ్రరీ సదుపాయం గూర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వివిధ విభాగాలను పరిశీలన చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. కమల కుమారి,ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను



### రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.కే. ఎల్లవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**గొలుగొండ అనకాపల్లి జిల్లా( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంవంద రోజుల్లో ఎల్లవరం గ్రామానికి రూ. 2.81 కోట్లు నిధులు మంజూరు చేశాం, ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా, అని సభాపతి అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండలం, ఎల్లవరంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన వివరించారు.దీపావళి నుంచి ఉచితంగా మూడు సిలిండర్లు పంపిణీ చేయనున్నారు అని అన్నారు . గత ప్రభుత్వం హయాంలో పంచాయతీకి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, కానీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలపై ఎల్లవరం పంచాయతీకి రూ. 7 లక్షలు మంజూరు చేశారని అన్నారు."ఎల్లవరం గ్రామం నాకు మెజారిటీ ఇచ్చింది, వారికి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాదే," అని అయ్యన్నపాత్రుడు గారు అన్నారు.కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ కార్యక్రమం చేపట్టాలన్నా కొంత సమయం పడుతుందని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకెళ్లి ఖజానా ఖాళీగా అప్పజెప్పిందని ఆయన ఆరోపించారు."16,437 ఉద్యోగాల కోసం మెగా %ఋజా% ప్రకటించాం. పెన్షన్లు పెంచి, సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్క రోజులోనే పంపిణీ చేస్తున్నాము . నర్సీపట్నం ఆస్పత్రులకు వచ్చే రోగులకు తక్కువ ధరలో భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశాం అని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు . ఉద్యోగస్తులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు వేస్తున్నాం," అని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జై రామ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజాన వీర సూర్య చంద్ర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగిర్ల అప్పలనాయుడు కే ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, ప్రభుత్వ అధికారులు కోటమ్మ నాయకులు పాల్గొన్నారు.

# నగరంలో అన్న క్యాంటీన్ల ప్రారంభం



**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 21 (అఖండ భూమి) :** కర్నూలు నగరపాలక సంస్థ నందు శనివారం పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు శనివారం నగరంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కల్లూరు పరిధిలో రెండు అన్న క్యాంటీన్లను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.5కే పేదల కడుపు నింపే బృహత్తర కార్యక్రమానికి మళ్ళీ ఎన్డీయే ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని, వీటి వల్ల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగం అన్నారు. నిరుపేదల ఆకలి వైకాపా హయాంలో నిర్దాక్షిణ్యంగా మూసేసి పేదల కడుపు మాడ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నక్యాంటీన్లు ప్రారంభానికి సంతకం చేశారని పేర్కొన్నారు.కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కొక అన్న క్యాంటీన్‌ను దాదాపు రూ.10 లక్షలు వెచ్చించి, నగరంలో 5 అన్న క్యాంటీన్లను ఆధునికీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. శనివారం కల్లూరు పరిధిలో పరిమళ నగర్, సెట్కూర్ కార్యాలయం వద్దనున్న రెండు క్యాంటీన్లు ప్రారంభించగా, సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో, పాతబస్టాండ్ కొండారెడ్డి బురుజు సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్లను మంత్రి టిజి భరత్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, ఎస్ఈ వేణుగోపాల్, ఎంఈ శేషసాయి, డిఈ రాజశేఖర్, ఏఈలు దినేష్, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురం పంచాయతీలో స్వచ్ఛ హిసేవ కార్యక్రమం



**గొలుగొండ అనకాపల్లి జిల్లా( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, ఎ.యల్.పురం మేజర్ పంచాయతీ కార్యాలయములో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ లోచల. సుజాత మరియు సచివాలయ కార్యదర్శి కె. రాజేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాన్ని మరి యు పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టేరు ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ భూ లక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ తమ్మినాయుడు అగ్రికల్చర్ అసిస్టెంట్ స్వర్ణ, ఎ.యన్. యమ్. లావణ్య సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధామీ పథకం పనుల్లో అవకతవకలు



**ఉప్పలగుప్తం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం 17వ విడత సామాజికతనిఖీ ప్రజావేదిక కార్యక్రంలో పలు అక్రమాలు అవినీతి పనులు వెలుగుచూసాయి.ఉప్పలగుప్తం. మండల పరిషత్ కార్యా లయం వద్ద శనివారం అధికా రులు నిర్వహించిన ఆడిట్లో తంబ్ వేయకుండా జాబు కార్డులు లేకుండా కొన్ని చోట్ల పనులు చేయకపోవడం గ్రామసభలకు రాకపోవడం వంటి పలు అక్రమాలు వెలుగు లోకి వచ్చాయి.పెదగాడవిల్లి పంచాయితీలో పంచాయితీ కు కేటాయించిన సిమ్మెంట్ బస్తా లు అమ్మివేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.దీనిపై పంచాయితి అధికారులు పట్టించుకొనక పోవడం విశేసం కాగా వీటన్నిటిపై రికవరీ చేప ట్టడం జరిగిందని అధికారులు వెల్లడించారు.మండలంలో వివిధ గ్రామపంచాయితీలలో ఉపాధి పనుల నిమిత్తం వేత నాలకు 8.30 కోట్ల రూపాయలుపంచాయితీ రాజ్ మెటిరియల్ పనులకు 2.30 కోట్లు రూపాయలు ఖర్చు చేయగా 67వేల రూపాయలు రికవరి చేసినట్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి.ఎస్. మధు సూదన్,డి.వి.ఒ. కె భీమేశ్వర్, ఎ.వెంకట శ్రీనివాస్,ఎస్.ఆర్. పి.బి.దాసు,జెడ్.పి.టిసి.గెడ్డం సంపదరావు, సర్పంచులు సమైఖ్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు,ఎం డి ఓ కె వి ప్రసాద్,ఎపి ఒ జె రాజామణి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి ఇఓతో ఇబ్బందులు

- పట్టించుకోని పాలకులు..
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు..




**వెల్దుర్తి సెప్టెంబర్ 21 (అఖండ భూమి) :** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు విధులు నిర్వహించే ఇన్చార్జి ఇఓతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటికి పన్ను రసీదులు ఇవ్వాలంటే ఇన్చార్జిఓ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెల్దుర్తి పట్టణం నందు 14 వార్డులు కలవు. పట్టణం నందు దాదాపు 20వేల నుండి 25వేల వరకు జనాభా కలదు. జూనియర్ అసిస్టెంట్ ఉండడంతో ప్రతి పని ఇఓతో ముడిపడి ఉండడంతో దిక్కుతోచని పరిస్థితులలో అధికారి విధులు నిర్వహిస్తున్నాడు. ఇన్చార్జి పాలనకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు మాత్రం ఎవరికి వారే యమునా తీరే.. అన్నట్లుగా పట్టణ ప్రజల పరిస్థితులు అగమ్య గోచరంగా తయారయ్యే పరిస్థితులు దాపరించాయి. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీకి సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని రెగ్యులర్ ఇఓ విధులు నిర్వహిస్తే సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రఘురామకృష్ణరాజు దిష్టి బొమ్మ దహనం



**అమలాపురం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**అమలాపురం రూరల్ మండ లం నడిపూడి గ్రామంలో అంబేద్కర్ బ్యానర్ ను తొలగించడం పై ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘు రామకృష్ణరాజు దిష్టి బొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసనలు చేస్తూ, చట్టపరమైన చర్యలు రఘురామకృష్ణ రాజు పై తీసుకోవాలని పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు.

# కార్మికులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం.



**అమలాపురం ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారు కార్మికులుగా నమోదు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కోనసీమ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులు యూనియన్ నాయ కులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతికార్మికుడు భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేయించుకోవాలని సహాయ కార్మి కశాఖ కమిషనర్ తెలిపారు. అదే విధంగా గతంలో కార్మికు లుగా నమోదు చేయించుకున్న వారు రెన్యువల్ చేయించుకో వాలని విజ్ఞప్తి చేశారు ఈ శ్రమ్ పోర్టల్ లో అసంఘటిత రంగ కార్మికులు నమోదు చేసుకోవా లని సూచించారు.ఈ కార్య క్రమంలో కోనసీమ జిల్లాలో భవన నిర్మాణ రంగానికి సంబం ధించిన సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు

## శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.



**యానం( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**యానాం నియోజకవర్గమైన దరియాలతిప్ప ఐలాండ్ సమీపంలో ఒ.ఎన్.జి సి. పైప్-లైన్ గ్యాస్ లికేజ్ అవుతున్నదని శుక్రవారం నాడు ఎమ్మెల్యే గొల్లపల్లి దృష్టికి రావడంతో తక్షణమే స్పందించి ఒ.ఎన్.జి సి.అధికారులతో మరియు అమలాపురం డివిజనల్ అధికారి తో ఎమ్మెల్యేగొల్లపల్లి మాట్లాడడం జరిగింది కొన్ని రోజులు క్రితం ఒ.ఎన్.జి సి.సంస్థ వారు తక్షణమే పైప్ను డిప్రజరైజ్ చేసి ఐసోలేట్ చేశారనని ప్రస్తుతం ఆ- పైపు నుండి ఎలాంటి గ్యాస్ లీకేజీ కావడం లేదని లీకేజీ అని చెప్పిన ప్రాంతాన్ని సంబంధిత అధికారులు తనిఖీ చేశారని అక్కడ ఎలాంటి గ్యాస్ లీకేజ్ లేదని పైపు లోనికి నీరు లోపలికి వెళ్లడం వల్ల పీడనం ఏర్పడి పైకి నీటి బుడగలు వస్తున్నాయి తప్ప ఎలాంటి గ్యాస్ లీకేజీలు లేవనిఒ.ఎన్.జి సి. అధికారులు తెలిపారని కొంతమంది ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరూ కూడా ఎలాంటి భయాందోళనకు పడవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులతో- అధికారులతో ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడం జరిగిందని ముమ్మిడివరం ఎమ్మార్వో కూడా దీనిపై స్పందించి పూర్తి వివరణ ఇవ్వడం జరిగిందని,ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక మానిటరింగ్ టీం- ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అధికారులు ఉన్నారని యానంలో ఉన్న కొంతమంది యువత తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ ఉన్న పరిస్థితిని తక్షణమే అధికారులు దృష్టికి తీసుకెళ్లడం పట్ల ఎమ్మెల్యే గొల్లపల్లి వారిని అభినందించారు. పుదుచ్చేరి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు,అధికార్లు సంసిద్ధంగా ఉన్నారని ప్రజలు అపోహలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలిని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు.

# కృష్ణా దేవి పేట ఎస్ ఐ ను కలిసి

## అభినందనలు తెలిపిన బిజెపి నాయకులు



**గొలుగొండ అనకాపల్లి జిల్లా సెప్టెంబర్ 21 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన. మహిళా ఎస్సై. టీ దివ్య ను గొలుగొండ మండలం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి గొలుగొండ మండల అధ్యక్షుడు. గౌరి నాయుడు. గొలుగొండ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు. చిక్కిరెడ్డి రామదాసు. అల్లూరు జిల్లా గిరిజన మోక్ష అధ్యక్షుడు అరిమెల రాజు. వైస్ ప్రెసిడెంట్ చంద్రరావు.తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ మండల కమిటీ త్వరలోఏర్పాటు !

## అల్లూరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి "ఉల్లి సీతారామరాజు"




**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 21 :** కొయ్యూరు మండలం జనసేన పార్టీ మండల కమిటీని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఉల్లి సీతారామరాజు తెలిపారు శనివారం జనసేన పార్టీ అరకు పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ వంపూరు గంగులయ్య సూచనల మేరకు రావడం జరిగిందని ఉల్లి సీతారామరాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసే స్థానాలు గురించి చర్చించడం జరిగిందని అని తెలిపారు అదేవిధంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు కూడా చర్చించడం జరిగిందని అన్నారు మండల పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణ్ క్రియాశీలక సభ్యుడు సాగిన బుచ్చిబాబు పీటా సుధీర్ నాగేంద్ర దిబ్బా సతీష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న గణిత అవధానం




**( అఖండ భూమి ) సెప్టెంబర్ 2౦1 :ఇచ్ఛాపురం :** స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన గణిత అవధానం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.పాఠశాల చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి గణిత అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ గణిత అవధాని మడ్డు తిరుపతిరావు విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు పృచ్ఛకులుగా అడిగిన ప్రశ్నలకు అవధాని తిరుపతిలో అద్భుతమైన సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు విసిరిన సమస్యలను అద్భుతంగా పూరించారు. అవధాన ప్రక్రియ చివరలో.. మొదటినుంచి చివరి వరకు అడిగిన ప్రశ్నలను గుర్తుచేస్తూ వాటి సమస్యలను వివరిస్తూ అద్భుతమైన ధారణ శక్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కృష్ణమూర్తి రెడ్డి గణిత అవధానిని ఘనంగా సన్మానించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లా అభివృద్ధికి

# సమర్థవంతంగా వినియోగించుకోవాలి





## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జి. భరత్

**కర్నూలు, సెప్టెంబర్ 21 (అఖండ భూమి) :** కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లా అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జి. భరత్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అధ్యక్షతన దిశా సమావేశాన్ని నిర్వహించారు..సమావేశంలో జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల శాఖలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాదిరిగానే జిల్లాలో అన్ని శాఖల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలని సూచించారు. అధికారులు జవాబుదారీ తనంతో పని చేయాలన్నారు..అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సమన్వయంతో పని చేయాలన్నారు.. తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవడంలో టాప్ లో ఉందని, అలాగే మనం కూడా వినియోగించుకోవాలని సూచించారు.. అవసరమయితే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అవసరమైతే ఆ వివరాలు ఇవ్వాలని, నిధుల మంజూరుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు..ఎంపీలు,ఎమ్మెల్యేలు పలు ప్రభుత్వ పథకాలకు అమలుకు సంబంధించి ఇచ్చిన రిప్రెజెంటేషన్ లపై అధికారులు స్పందించి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని మంత్రి సూచించారు.. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాల పరిస్థితి గురించి స్ట్రెంథ్నింగ్ రిపోర్ట్ పంపమని 2 నెలల కిందట చెప్పడం జరిగిందని, సంబంధిత నివేదికను వారం రోజుల లోపు పంపించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని మంత్రి ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగక ముందే భవనాలు బాగా లేని చోట మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల లాభాల

# వాటా చెల్లించడం కార్మిక పోరాట ఫలితమే

## సింగరేణి ఘని కార్మిక సంఘంరాష్ట్ర నాయకులు అంబాల మహేందర్



**బెల్లంపల్లి సెప్టెంబర్ 21(అఖండ భూమి):** నాగపూర్ నందు జరిగిన తొమ్మిదవ వేజ్ బోర్డు సందర్భంగా వేల మంది కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు.అప్పుడున్న సి ఎల్ ,ఎస్ సి సి ఎల్ ,డీసీల్ ,ఈ సి ఎల్ , గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సింగరేణిలో కాంట్రాక్టు వ్యవస్థ, అనేది ఉండకూడదు ఇది ఒక జాతీయ పరిశ్రమలో ప్రైవేటు కార్మికులను నియమించి పనులు చేయించుకుంటున్నారు.అని కాంట్రాక్టు కార్మికులు చర్చించడం ద్వారా 9వ వేజ్ బోర్డులో చర్చించి హై పవర్ కమిటీని నియమించి అందులో నాలుగు కేటగిరీలుగా చేసినారు.అవి హైస్కెల్డు,స్కిల్డ్,సెమిస్కిల్డ్, అన్ స్కిల్డ్,గా విభజించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాయలు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నాము,కానీ సింగరేణి కి వచ్చిన లాభాలను పోల్చుకుంటే కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చేవి నామ మాత్రమే కనీసం పదివేల రూపాయలు ఇవ్వాలి,రెండు దశాబ్దాలుగా సింగరేణిలో పోరాటాలు చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిన చరిత్ర కెసిఆర్ కే దక్కింది.అసలు సింగరేణిలో ప్రైవేటీకరణ వ్యవస్థ అనేది ఉండకుండా చేస్తానని నిండు సభలలో ప్రగల్భాలు పలికిన కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులను విస్మరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టు కార్మికులకు జీవో లను విడుదల చేస్తామని చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. (సి అండ్ ఎం,డి) గతం లో జరిగిన సింగరేణి ఎన్నికల సందర్భంగా 13 కార్మిక సంఘాల నాయకులతో ఈసారి లాభాల వాటా కాంట్రాక్టు కార్మికులకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇంతే కాకుండా వేతన పెంపుదలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అనేక జీవోలు పెండింగ్ ఉన్నవి, వాటిని వెంటనే విడుదల చేసి పర్మినెంట్ కోసం చొరవ తీసుకొని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి, కొన్ని కార్మిక సంఘాలు కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి లాభాల వాటా మీమంటే మేమే ఇప్పిచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. వాస్తవంగా వీరికి చిత్తశుద్ధి ఉంటే కాంటాక్ట్ కార్మికులకు సంబంధించి,సమాన పనికి- సమాన వేతనం ఇప్పించాలని అలాగే కాంట్రాక్టు కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేపించాలని సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్ జీ కే ఎస్) డిమాండ్ చేస్తున్నది.కాంట్రాక్ట్ కార్మికులు తమ వేతన పెంపుదల,మరియు పెర్మనెంట్ కోసం జరిగే పోరాటంలో ముందుండాలని సింగరేణి గని కార్మిక సంఘం పిలుపునిస్తున్నది.

వారి డిమాండ్స్

1) ప్రతి కాంట్రాక్టు కార్మికునికి మినిమం లాభాల వాట నుండి పదివేల రూపాయలు చెల్లించాలి.

2) కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.

3) సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.

ఇట్లు
అంబాల మహేందర్
రాష్ట్ర నాయకులు
సింగరేణి గని కార్మిక సంఘం

# సెప్టెంబర్ 25న జరిగే తిరుమలగిరిలో బస్ డిపో సాధన

# కొరకై జరిగే విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని



**( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో సాధన కమిటీ కన్వినింగ్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ,ఈనెల 25వ తేదీ బుధవారం రోజున తిరుమలగిరి బస్టాండ్ లో బస్ డిపో సాధన కోసం జరిగే మండల విస్తృత స్థాయి సమావేశానికి ప్రతి గ్రామం నుండి చలో తిరుమలగిరి ఇంటికో మనిషి, ఊరుకో బండి అనే పట్టుదలతో తిరుమలగిరి బస్ డిపో సాధించుకోవడం కోసం రండి. ఉదయం 10 గంటలకు తిరుమలగిరి బస్టాండు లో జరిగే మండల విస్తృత సమావేశానికి హాజరు కావాలని బస్ డిపో సాధన కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగినది.తిరుమలగిరి మండల పరిసర ప్రాంత ప్రజలంతా తిరుమలగిరి బస్ డిపో నిర్మాణం చేయుటకై మీరంతా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరుచున్నామన్నారు. తిరుమలగిరి వ్యాపార పరంగా దినదినము అభివృద్ధి చెందుతూ వేలాది మంది ప్రయాణికులకు నిలయంగా మారిందన్నారు.తిరుమలగిరి లో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గం మొత్తం ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీకి కూడా ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి కావాలంటే బస్ డిపో నిర్మాణం అవసరమని అందుకని సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు ప్రజాతంత్ర వాదులు ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకునే వారందరూ స్పందించి తిరుమలగిరిలో బస్టాండ్ లో జరిగే బస్ డిపో సాధన కోసం జరిగే విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని సలహాలు సూచనలు ఇవ్వాలని అలాగే నిర్మాణం చేయడం కోసం మీ వంతు కృషి చేయవలసిందిగా బస్ డిపో సాధన కమిటీ సుమారు రెండు నెలల నుండి తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను, సంబంధిత ఆర్టీసీ మేనేజర్లను, ఆర్టీసీ రాష్ట్ర అధికారులను కలిసి మెమోరడం ఇవ్వడం జరిగినది. ఇందుకు ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సుముఖంగానే తిరుమలగిరి లో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గానికి అనుకూలంగా ఉంటదని అన్ని విధాలుగా డెవలప్మెంట్ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తిరుమలగిరిలో ఆర్టీసీ డిపో నిర్మాణం కోసం స్థల సేకరణ జరిపించి, ఆర్టీసీ డిపో నిర్మించడం కోసం మీరు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే పాషా, వేల్పుల లింగయ్య, హనుమంతు, చిరకాల రమేష్, యాదగిరి ,లింగయ్య, యాకయ్య, నలుగురి రమేష్ ,కందుకూరి కొండయ్య, మీనా రెడ్డి , భాస్కర్ రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అఖండ భూమి)** ఆర్మూర్ పట్టణంలోని చేనేత కాలనీ లోని తెలంగాణ ఉద్యమ నేత. స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ. వర్ధంతి సందర్భంగా పద్మశాలి సంగం అధ్యక్షుడు అంబల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలి ప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్ పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివళులర్పించిన. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ తొలి దశ. మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్నారని. రాష్ట్ర ఏర్పాటు కోసం మొట్టమొదటిసారిగా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకొని ఉద్యమాలకు ఊపిరి అందించి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఆయన చేసిన పోరాటాలను. ఉద్యమ స్ఫూర్తి. త్యాగాలను స్మృతించుకున్నారు. అధ్యక్షుడు అంబల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి గా పుట్టినందుకు గర్వంగా ఉందని బాపూజీ స్ఫూర్తిగా తీసుకొని పద్మశాలీలు రాజకీయంగా సేవా కార్యక్రమాలు ముందుండాలని ఆకాంక్షించారు. నివాళులు అర్పించిన వారిలో కౌన్సిలర్ వనం శేఖర్. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు గంగాధర్. పట్టణ ప్రధాన కార్యదర్శి గణపురం సంతోష్. రవీందర్. బత్తుల భాస్కర్. 8 తర్పాల అధ్యక్షులు నూకల నారాయణ. బండి అనంతరావు. చిట్ల యగ్నేష్. రుద్ర రాజేశ్వర్. సైబ సుధాకర్. వేముల ప్రకాష్. సద మస్తుల గణపతి. కొక్కుల రమకాంత్. మాజీ కౌన్సిలర్ గుద్దేటి రమేష్. విశ్రాంత ఉద్యోగులు మ్యాక మోహన్దాస్. ఆడెపు ప్రభాకర్. జిందం నరహరి. డాక్టర్ నరహరి. కటకం నరేందర్. అన్ని తర్పాల అధ్యక్షులు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు న్యాయవాది చిలక కిష్టయ్య. శరత్ ధీరజ్ లు ఉన్నారు.

అఖండ భూమి

ఆదివారం 22-09-2024

## బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలి





**సభ్యత్వం లో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుంది**

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలి**

**వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(అఖండ భూమి):** నిజామాబాద్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాబీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ మరియు వ్యాపారస్తుల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షత న నిర్వహించడం జరిగింది. అనంతరం 39 వ వార్డు పరిధిలో కాలనివాసులచే సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని ప్రజలు సభ్యత్వం చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. సభ్యత్వం లో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని అన్నారు. వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారని అన్నారు.

## ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే వారికి సంవత్సరం గాని అడ్మిషన్ షెడ్యూలు ప్రారంభమైనది.

**సెప్టెంబర్ 21 (అఖండభూమి) :** ఇంటర్ మరియు 10వ తరగతి చదువుకునే విద్యార్థులు 08 /08/2024 నుంచి 20/09/2024 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్ చేసుకోవచ్చు. అపరాధ రుసుముతో 11- 9- 2024 నుండి 3-10-204 వరకు అడ్మిషన్ చేసుకోవచ్చు. పదవ తరగతి అడ్మిషన్ కొరకు 1)ఇంతకు ముందు చదివిన తరగతి చెందిన టిసి(TC) అదేవిధంగా టీసీ కనుక లేనట్లయితే పుట్టిన తేదీ సర్టిఫికెట్ (Date of birt) 2)ఆధార్ కార్డు .3) రెండు ఫోటోలు ,4) కులం సర్టిఫికెట్ . రెండు సెట్ల xerox.

**ఇంటర్మీడియట్**

చదువుకునే వారు 1) టెన్త్ క్లాస్ మెమో, 2)టి సి ,3)కులం సర్టిఫికెట్ 4)ఆధార్ కార్డ్ 5) రెండు ఫోటోలు. అన్ని రెండు సెట్ల %శవతీశీఞ%. సబ్మిషన్ చేయాల్సి ఉంటుంది. వివరాల 9440429721,9848042721 దోమకొండ మండల కేంద్రంలో నెంబర్లకు ఫోన్ చేయగలరు.

## చెత్తను తొలగించిన మున్సిపల్ కార్మికులు..







**అఖండ భూమి వార్తకు చక్కటి స్పందన..**
**స్పందించిన మున్సిపల్ కమిషనర్ రాజు..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అఖండ భూమి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధి లోని 36వ. వార్డుకు మున్సిపల్ చెత్త సేకరణ బండ్లు రాక విపరీతమైన చెత్త పేరుకపోయి కంపు కొడుతుందని.. వార్డుపై మున్సిపల్ అధికారుల చిన్న చూపు ఎందుకు.. అనే వార్త అఖండ భూమి సంచలన దినపత్రికలో రావడంతో శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు వార్తకు స్పందించి మున్సిపల్ కార్మికులతో చెత్తను తొలగింప చేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ. ప్రతిరోజు వార్డుకు మున్సిపల్ చెత్త సేకరణ బండ్లను పంపించాలని కమిషనర్ను కోరుతున్నారు. వార్డు సమస్యను పరిష్కరింప చేసిన అఖండ భూమి దినపత్రికకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి పాఠశాలలో వ్యాసరచన పోటీలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిది ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** ఈరోజు అన్ని పాఠశాలలో వ్యాసరచన ఎస్సే రైటింగ్ వ్యాస రచన ప్రతిజ్ఞ పాఠశాలలో చేయించడం జరిగింది. ఈరోజు బిబిపేట్ మండల కేంద్రంలో నీ విలేజ్ మల్కాపూర్ గ్రామంలో ఎంపీడీవో ఎంపీవో పంచాయతీ కార్యదర్శి స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్ ఆశా వర్కర్ వివో పాల్గొనడం జరిగింది

## సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా ప్రకటించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.4,701 కోట్ల లాభాలు సాధించింది. పెట్టుబడులు పోగా రూ.2,412 కోట్ల లాభాల్లో 30 శాతం వాటాగా రూ.796 కోట్లు కార్మికులకు పంచుతున్నాం. ఒక్కో కార్మికుడికి రూ.లక్షా 90 వేలు వస్తాయి. నిరుడు రూ.లక్షా 70 వేలు ఇవ్వగా, ఈసారి రూ.20 వేలు ఎక్కువ ఇస్తున్నాం. సింగరేణిలో 41,837 రెగ్యులర్ ఎంప్లాయిస్, 25 వేల మంది కాంట్రాక్టు వర్కర్లు పనిచేస్తున్నారు. ఇప్పటివరకు రెగ్యులర్ ఎంప్లాయిస్కు మాత్రమే లాభాల్లో వాటా పంచారు. సింగరేణి యూనియన్లు, మేనేజ్మెంట్, రాష్ట్ర ప్రభుత్వం మానవతాదృక్పథంతో ఆలోచించి కాంట్రాక్టు వర్కర్లకు ఒక్కొక్కరికి రూ.5వేలు బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. లాభాల వాటా దసరా పండుగకు ముందే అందజేస్తాం. అని అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా గోలేటి లో కాంట్రాక్ట కార్మికులు స్వీట్లు ఒకరికొకరు తినిపిస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో.. ఉపేందర్, భీమేష్, నక్క చందు, పోగుల కమల, రాధా, డోంగ్రి శంకరమ్మ లు పాల్గొన్నారు..

## సూర్యాపేటలో పిడుగు



**సూర్యాపేట,( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో బారీ వర్షం కురుసింది. పట్టణంలోని తాళ్ల గడ్డ చెందిన లూనావత్ విజయ్ సింగ్ ఇంటిపై పిడుగు పడింది. ఆ ఇంట్లో 8 కుటుంబాలు నివసిస్తున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు కానీ 11ఫ్యాన్లు,3 టీవీ లు కాలిపోయాయని బాధితులు తెలిపారు. ఒక్కసారిగా కురిసిన వర్షం వల్ల రోడ్లు జలమయమయ్యాయి.

## శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ విద్యార్థులచే అనాథ శరణాలయంలో దుప్పట్లు, నిత్యవసరాల పంపిణీ




**సూర్యాపేట( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :** ఉండ్రుకొండ సమీపంలోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చార్లెట్ అనాథ శరణాలయం లో ఉన్న అనాథ పిల్లలకు దుప్పట్లు మరియు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస్ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం గురుకుల్ యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారికి ఉన్న బాధ్యతను గుర్తించేందుకు దోహదపడతాయని వివరించారు. అంతేకాక, పాఠశాల డైరెక్టర్ హార్దిక్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు నైతిక, సామాజిక విలువలను బోధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథ శరణాలయంలోని పిల్లలకు కొంత సహాయం అందడం మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో సేవాభావం మరియు పరస్పర సహాయ సహకారాల పట్ల అవగాహన పెంపొందించడంలో ఇది మంచి ఉదాహరణగా నిలిచారు.

# దేశం కొరకు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



**( అఖండ భూమి ) సెప్టెంబర్ 21 :**కొరకు తన జీవితాన్ని ధార పోసిన స్వర్గీయ ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక చేనేత సహకార సంఘం, మండల పద్మశాలి సంఘం, పూలే అధ్యయన వేదిక , బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఘనముగా నిర్వహించారు. చేనేత సంఘం జిల్లా నాయకులు,బి సి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం స్వాగతోపాన్యాసం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూలే అధ్యయన వేదిక రాష్ట్ర నాయకులు కొట్టగట్టు మల్లయ్య మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తన జీవితమంతా ప్రజా ఉద్యమాలు,దేశ శ్రేయస్సు కొరకు పాటుపడిన వ్యక్తి అతనిని అందరూ ఆదర్శంగా తీసుకుని ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకు పోవలసిందిగా కోరారు. అనంతరం బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ నైజాం నిరంకుశానికి ఎదురొడ్డి పోరాడిన దిశాలి,తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు మొట్ట మొదట సారిగా తన మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదులు కొని ఉద్యమాలకు ఊపిరి అందించి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. రాష్ట్ర ఏర్పాటు తను చూడలేక పోవడం బాధాకరం అని అన్నారు.అనంతరం మాట్లాడిన వారిలో జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్స రామ్మూర్తి,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మద్దూరి రాములు,చింతకింది సోమ నారాయణ,మద్దూరి రాములు లక్ష్మణ్ బాపూజీ గారు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వంగరి సోమకృష్ణ, వెంగలి మధు, ఏనగందుల రవి, మద్దూరి శేఖర్, వంగరి ఉపేందర్, వంగరి సూర్యనారాయణ, వంగరి లక్ష్మీనారాయణ, వంగరి సోమయ్య, యెల్లె మల్లయ్య, దుస్స వేణుగోపాల్,వంగరి రమేష్, గుండు కిరణ్, సుంకి వీరస్వామి, వంగరి పెద్ద సోమయ్య, మద్దూరి వెంకటయ్య, కొక్కుల సోమ నరసయ్య, బేతు ప్రవీణ్, మంచే అంబదాస్, కస్తూరి కృష్ణ, వెంగలి పాండయ్య, వంగరి కోటయ్య, వంగరి శ్రీను, వీరబత్తిని మల్లయ్య, కోట రాములు, మద్దూరి శంకరయ్య, మద్దూరి కృష్ణమూర్తి, అక్కల ఉప్పలయ్య, మూడ నాగరాజు, వంగరి కిషన్, కోట సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాలకు మద్దతుగా తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక మద్దతు




**బెల్లంపల్లి సెప్టెంబర్ 21(అఖండ భూమి):**తెలంగాణ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రోజు రాష్ట్ర బందుకు పిలుపినిచ్చినారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించినారు. ఆదివాసీ సంఘాలకు మద్దతుగా తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పూర్తి మద్దతును తెలియజేసి నిరసన ర్యాలీలోపాల్గొన్నారు. ఈయొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ...నెల రోజుల క్రిందట జైనూరు మండలంలో మీనా భాయి అనే ఆదివాసి మహిళా పట్ల అత్యాచారం జరిగి సుమారు నెల రోజులు గడుస్తున్న అత్యాచారం చేసినటువంటివ్యక్తిపై చర్యలు తీసుకోలేదని అగ్రవర్ణాలకు అన్యాయం జరిగితే హుటాహుటిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టి శిక్షలు విధించిన ప్రభుత్వం ఆదివాసి మహిళపై అత్యాచారం జరిగితే ఇప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరం అని అన్నారు. ఆదివాసీలకు ఒక న్యాయం,అగ్రవర్ణాలకు ఒక న్యాయం,ఉండవద్దని పక్షపాతం లేకుండా అత్యాచారం చేసిన నిందితునికి ఉరిశిక్ష విధించాలని బాధిత మహిళకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకులు,బుర్స గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కమ్మరి భీమయ్య,దళిత సంఘాల నాయకులు కుంభాల రాజేష్,దుర్గం గోపాల్,గొడిసెల శ్రీహరి,తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుసబ్బాని రాజనర్సు,మాధిగహక్కుల దండోరాస్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ కుమార్,ఎరుకల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాపు,మాల మహానాడు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి ప్రతాప్, ఎం ఆర్ పీ ఎస్ నాయకులుపొన్నాల కనకరాజు,ఆదివాసీ సంఘం నాయకులు చింతపురి రఘు,తుంగేడ కన్నయ్య,బొలిశెట్టి రాజం,జంబి బాపు,భీమేష్,గోగారపు సరోజ,బుర్స పద్మ,కమ్మరి విజయ,బుర్స మల్లీశ్వరి,మడే మలల్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ సమ్మెలో భాగంగా నిజాంసాగర్ చౌరస్తాలో ధర్నా




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (అఖండ భూమి):** కామారెడ్డి జిల్లా ఆరోగ్యశ్రీ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం నిజాంసాగర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి మార్గదర్శకులైన రాజీవ్ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు జరగాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు సరైన న్యాయం జరగకపోవడం వల్లే ఈరోజు ఆందోళన బాట పట్టడం జరిగిందన్నారు. తక్షణమే క్యాడర్ చేంజ్ చేయాలని ఈరోజు ఆరోగ్య శాఖ మంత్రితో జరిగే చర్చలు విజయవంతం కావాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని, హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అల్లావుద్దీన్, రాష్ట్ర ఎస్క్యూటివ్ మెంబర్ కృష్ణవార్ధన్, జిల్లా కార్యదర్శి సాయిబాబా లు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల హక్కులైనటువంటి డిపిఓ కేడర్ ని తక్షణమే కల్పించాలని, సమాన పనికి సమాన వేతనంతో పాటు జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని, ఔట్సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు జరిగే చర్చలు ఆరోగ్యమిత్రాలకు సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ మిత్రలు గంగాధర్, క్రాంతి కిరణ్ గౌడ్, లక్ష్మారెడ్డి, స్వామి రెడ్డి, అంజయ్య మహేందర్,జయవర్ధన్, రాజు, మహేష్, నరసవ్వ, పద్మ, వినోద్, కాశమని, నిర్మల, పాల్గొన్నారు..

# ఈ లక్షణాలు ఉంటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగినట్లే..

నిజానికి శరీరంలో కొలెస్ట్రాల్ 2 విధాలుగా చేరుతుంది. మొదటి పద్ధతిలో కాలేయం కొలెస్ట్రాల్‌ను ఉత్పత్తి చేస్తుంది. రెండవ పద్ధతిలో సాధారణ ఆహారం ద్వారా ఏర్పడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం చాలా వరకు పెరుగుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులు, స్ట్రోక్, అధిక రక్తపోటు, మధుమేహం, కాలేయ సమస్యలు వంటి అనేక తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. దీని లక్షణాలు కొన్ని కళ్ళు, పాదాలు, నాలుకపై కనిపించడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఇకపోతే ప్రస్తుత కాలంలో అధిక కొలెస్ట్రాల్ రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కొలెస్ట్రాల్ అనేది ఒక రకమైన జిగట పదార్థం. ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. కణాలను నిర్మించడానికి, విటమిన్లు, అనేక హార్మోన్లను తయారు చేయడానికి శరీరానికి ఇది అవసరం. ఏదైనా అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి హాని కలిగించే విధంగా, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడం కూడా ఆరోగ్యానికి హానికరం. దీనిని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నప్పుడు అది రక్త ధమనులలో నిక్షిప్తం చేయబడుతుంది. ఇది గుండెపోటు అవకాశాలను పెంచుతుంది. మరి ఎలాంటి లక్షణాలుంటే కొలెస్ట్రాల్ శరీరంలో ఎక్కువైంది అని గమనించవచ్చంటే.

**అధిక రక్తపోటు:**శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల అధిక రక్తపోటు సమస్య వస్తుంది. కొలెస్ట్రాల్ పెరుగుదల కారణంగా, రక్త సిరల్లో ఫలకం పేరుకుపోతుంది. ఇది అధిక రక్తపోటు అవకాశాలను చాలా వరకు పెంచుతుంది.

## కుండపోత వర్షం... రైతులకు అపార నష్టం



**వెల్దుర్తి సెప్టెంబర్ 21 (అఖండ భూమి) :** రైతులకు కుండపోతతో వర్షం కురవడంతో.. పంట పొలాలు నీట మునిగి అపార నష్టానికి గురయ్యారు. కొంతమంది రైతులకు కలిసి వచ్చిన మరి కొంతమంది రైతులకు అపార నష్టాన్ని సరిచూసింది. వెల్దుర్తి మండలంలో శనివారం కురిసిన పానాలకు యొక్క శాతం రైతులకు నష్టాన్ని చూపించక తప్పలేదు. మండలంలోని రామలకోట గ్రామానికి చెందిన మధు, శివ, మద్దయ్యలు కుర్ర, ఉల్లిగడ్డ, సజ్జ పంటలు అపార నష్టానికి గురైనట్లు రైతులు మీడియాకు తెలిపారు. సంబంధిత అధికారులు రైతుల పంట పొలాలను పర్యవేక్షించి నష్టాన్ని నమోదు చేసి రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## మహిళలకు కేంద్రం గుడ్ న్యూస్.. ఒక్కొక్కరికి రూ.8 లక్షల ప్రయోజనం!



మహిళలకు ఒక్కొక్కరికి రూ.8 లక్షల లబ్ధి చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద పలు రాష్ట్రాలకు చెందిన సుమారు 3000 మహిళా స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) ఈ సంవత్సరం డ్రోన్‌లు ఇవ్వనున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 14500 స్వయం సహాయక సంఘాలకు డ్రోన్లు అందజేయనున్నారు. వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రకారం.. పథకం యొక్క ముసాయిదా ఇప్పటికే సిద్ధం చేయబడింది. ఏడాదిలో మిగిలిన మూడు నెలల్లో 3000 డ్రోన్లను పంపిణీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు ఈ నెలాఖరులోగా రాష్ట్రాలకు అందజేసి, ఆ తర్వాత ప్రక్రియ ప్రారంభిస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని స్వయం సహాయక బృందాలకు గరిష్టంగా డ్రోన్‌లు ఇవ్వనున్నారు. డ్రోన్ల పంపిణీలో మహారాష్ట్ర రెండో స్థానంలో, కర్ణాటక మూడో స్థానంలో నిలిచాయి.

అఖండ భూమి

ఆదివారం 22-09-2024

## అలా అవుతుందని అనుకోలేదు..

# విజయ్ పై నాని వైరల్ స్టేట్మెంట్





వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే నాచురల్ స్టార్ నాని త్వరలో సరిపోదా శనివారం మూవీతో సందడి చేయడానికి సిద్ధమవుతున్నాడు. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే నాచురల్ స్టార్ నాని త్వరలో సరిపోదా శనివారం మూవీతో సందడి చేయడానికి సిద్ధమవుతున్నాడు. ముక్కు సూటిగా మాట్లాడడంతో పాటు తన అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడించడం నానికి బాగా అలవాటు. తాజాగా నాని తలపతి విజయ్ కు సంబంధించిన ఓ మూవీ గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాని చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమిళ్ సూపర్ స్టార్ తలపతి విజయ్ నటించిన చిత్రాలు చాలా వరకు సక్సెస్ సాధించాయి. రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న విజయ్ గోట్ చిత్రం తర్వాత సినిమాలు చేసే అవకాశం లేదు అన్న విషయం తెలిసిందే. ఇక విజయ్ నటించిన సినిమాలలో బీస్ట్ మూవీ బాక్సాఫీస్ వద్ద పెద్ద డిజాస్టర్ గా మిగిలింది. కమర్షియల్ గా ఈ చిత్రం విఫలమైనప్పటికీ కంటెంట్ పరంగా తనకు ఎంతో నచ్చింది అని నాని పేర్కొవడం ఇప్పుడు వైరల్ అయింది. తమిళ్ లో సుహాసిని తో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో నాని బాక్సాఫీస్ వద్ద పెద్దగా సక్సెస్ సాధించకపోయినప్పటికీ బీస్ట్ చిత్రం తనకు బాగా నచ్చింది అని పేర్కొన్నారు. ఈ మూవీలో రా ఏజెంట్గా విజయ్ నటన అద్భుతంగా ఉందని.. యాక్షన్ సీన్స్ అధ్యంతం ఆకట్టుకునేలా ఉన్నాయని నాని పేర్కొన్నారు. 'నిజానికి సాలిడ్ కంటెంట్ ఉన్న ఈ చిత్రం మంచి విజయం సాధించాల్సింది. కానీ ఎందుకో అభిమానుల అంచనాలకు ఇది రీచ్ కాలేక పోయింది ' అని నాని పేర్కొన్నారు. సినీ ఇండస్ట్రీలో సాధారణంగా పక్క హీరోల గురించి మనసు విప్పి పొగడడం చాలా అరుదుగా జరుగుతుంది. కానీ నాని మొదటి నుంచి కూడా టాలెంట్ ను ప్రోత్సహించడంతోపాటు అవతల వాళ్ళలోని ప్రతిభను గుర్తించి ప్రశంసించడానికి వెనుకాడడు. ప్రస్తుతం నాని సరిపోదా శనివారం చిత్రంతో బాక్స్ ఆఫీస్ వద్ద సందడి చేయబోతున్నాడు. ఈ విజిలెంట్ యాక్షన్ థ్రిల్లర్ లో నాని ఓ వైవిధ్యమైన పాత్రలో నటించబోతున్నాడని టాక్. 90 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రంలో సూర్య, ప్రియాంక మోహన్, అభిరామి, అదితి బాలన్, %ూ%. సాయి కుమార్ , శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడే ఓ యువకుడు.. అతని చుట్టూ నెలకొన్న కథ ఆధారంగా ఈ చిత్రం ముందుకు సాగుతుంది. ఆగస్టు 29న థియేటర్లలోకి రాబోతున్న ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అనుకున్న రేంజ్ లో ఈ మూవీ సక్సెస్ సాధిస్తే నాని మార్కెట్ వాల్యూ మరింత పెరుగుతుంది.

## చీరందంలో మత్తెక్కిస్తోన్న

# నాగినీ అందం!



బాలీవుడ్ అందం మౌనీ రాయ్ అలియాస్ నాగిని ఎలివేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ అందం మౌనీ రాయ్ అలియాస్ నాగిని ఎలివేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆందాల ఆరోబోతలో అమ్మడు ముందు వరుసలో ఉంటుంది. టూపీస్.. స్విమ్ షూట్ బికీనీల్లో చేసే రచ్చ అంతా ఇంతా కాదు. తెరిచిన పుస్తకం వలే అందాలు ఆరబోస్తుంది. సందర్భం ఏదైనా మౌని ఘాటు ఫోజులకు ఎవరైనా ఫ్లాట్ అవ్వాల్సిందే. అంతగా గ్లామర్ ఎలివేషన్ పై దృష్టి పెడుతుందీ నాగిని. తాజాగా అమ్మడు చీరందంలో కవ్వింపు చర్యలకు దిగిందిలా. ఇదిగో ఇక్కడిలా డార్క్ బ్లూ కలర్ చీరందంలో నడుం అందాల్ని హైలైట్ చేసింది. మ్యాచింగ్ తెలుపు రంగు బ్లౌజు ధరించి చూపరులను ఆకర్షించింది. నేలపై పడుకుని ...పరుపుపై తలకి సపోర్టు గా చేయిని పెట్టి కెమెరాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. అమ్మడి స్కిన్ టోన్ పాల నురుగుల సౌందర్యమే. సొగసరి మ్యాకప్, అలంకరణ మౌనీని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. %ూశ్రీంశీ =ముం% - మరోటి రెడీ చేసిన బాబు.. దసరాకి ఫిక్స్! మౌని రాయ్ మల్టీట్యాలెంటెడ్. మోడలింగ్ నుంచి అటుపై గాయనిగా..నటిగా ఫేమస్ అయింది. తొలుత సినిమాలకన్నా టీవీషోలతోనే మౌనీరాయ్ బాగా ఫోకస్ అయింది. పాప్ ఆల్బమ్ సింగర్ గానూ మౌనీరాయ్ శ్రోతల్ని అలరించింది. బాలీవుడ్ లో వరుసగా అవకాశాలు అందుకుంటుంది. మునుపటి కంటే మరింత వేగంగా పనిచేస్తోంది. గత ఏడాది ఖాళీగా ఉన్నా 2024 లో మాత్రం నాలుగైదు కమిట్ మెంట్లతో కనిపిస్తుంది. ఆ మధ్య బ్లాకౌట్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇటీవలే రిలీజ్ అయిన జాన్ అబ్రహం %-%వేద%-%లోనూ స్పెషల్ అప్పిరియన్స్ తో అలరించింది. ఆ సినిమా ఫ్లాప్ అయినా మౌనీ రాయ్ పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఆమె నటిస్తోన్న మరో రెండు చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.

# అర్ధరాత్రి నుంచే దేవర అరాచకం..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ దేవర. కొరటాల శివ దర్శకత్వంలో హైవోల్టేజ్ యాక్షన్ ప్యాక్డ్ చిత్రంగా దేవర తెరకెక్కుతోంది. ఇప్పటికే దేవర నుంచి వచ్చిన రెండు సాంగ్స్ మూవీపైన అంచనాలు అమాంతం పెంచేశాయి. అనిరుద్ రవిచందర్ ఇచ్చిన మ్యూజిక్ కూడా దేవరకి మెయిన్ అస్సెట్ అయ్యే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఇక దేవర క్యారెక్టర్ లో ఎన్టీఆర్ పెర్ఫార్మెన్స్ తో అందరిని నెక్స్ట్ లెవల్ కి తీసుకొని వెళ్ళిపోతాడని భావిస్తున్నారు.కొరటాల శివ ఈ సారి సోషల్ మెసేజ్ పక్కన పెట్టి ప్యూర్ గూస్ బాంప్స్ కథతో దేవర చిత్రాన్ని రెడీ చేస్తున్నారు. తెరపై అరాచకం హై లెవల్ లో ఉంటుందని ఇప్పటికే స్టోరీలైన్ గురించి కొరటాల చూచాయగా చెప్పారు. ఇదిలా ఉంటే సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో దేవర మూవీ రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ మొదటి వారం నుంచి మూవీ ప్రమోషన్స్ పై పూర్తిస్థాయిలో ఫోకస్ చేసే అవకాశం ఉందంట.ఎన్టీఆర్ ఈ సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేసి కంటెంట్ ని బలంగా జనాల్లోకి పంపించాలని భావిస్తున్నారు. సైఫ్ అలీఖాన్, జాన్వీ కపూర్ దేవర చిత్రంలో నటించిన నేపథ్యంలో బాలీవుడ్ లో వారి ద్వారా మూవీకి ఎంతో కొంత ప్లస్ అవుతుందని అంచనా వేస్తున్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ తో జూనియర్ ఎన్టీఆర్ కి నార్త్ ఇండియాలో మంచి క్రేజ్ వచ్చింది.అందుకే దేవర మూవీ సౌత్ తో పాటు నార్త్ లో కూడా భారీ కలెక్షన్స్ ని కొల్లగొట్టడం గ్యారెంటీ అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే దేవర మూవీ అరాచకం సెప్టెంబర్ 27న మిడ్ నైట్ షోలతోనే థియేటర్స్ లో మొదలవుతుందని తెలుస్తోంది. త్వరలో చిత్ర యూనిట్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందంట. అర్ధరాత్రి 1:08 గంటలకి దేవర మొదటి షో థియేటర్స్ లో మొదలవుతుందంట.ఎన్టీఆర్ ఫ్యాన్స్ అయితే దేవర మూవీ కోసం చాలా ఎగ్జైటింగ్ గా ఎదురుచూస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత తారక్ కొత్త సినిమా కోసం ఫ్యాన్స్ రెండేళ్ల నుంచి ఎదురుచూస్తున్నారు. మరో నెల రోజుల్లో బాక్సాఫీస్ ని షేక్ చేసే దేవర సునామి వస్తుందని ఫ్యాన్స్ ఆసక్తిగా పోస్టులు పెడుతున్నారు. కల్కి 2898ఏడీ తర్వాత దేవర మూవీ భారీ అంచనాలతో థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా కూడా 1000 కోట్ల కలెక్షన్స్ టార్గెట్ తోనే రిలీజ్ కాబోతోంది. మరి ఈ నెంబర్ ని దేవర ఎంత వరకు అందుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## 'సాహో' బ్యూటీ

# అరుదైన వంద రికార్డ్

ప్రభాస్ హీరోగా నటించిన సాహో సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ శ్రద్ధా కపూర్. సాహో సినిమా తెలుగు లో పెద్దగా ఆడకున్నా కూడా హిందీలో భారీ వసూళ్లను దక్కించుకుంది. ప్రభాస్ హీరోగా నటించిన సాహో సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ శ్రద్ధా కపూర్. సాహో సినిమా తెలుగు లో పెద్దగా ఆడకున్నా కూడా హిందీలో భారీ వసూళ్లను దక్కించుకుంది. దాంతో సాహో సినిమా దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఈ మధ్య కాలంలో హీరోలు వరుసగా వందల కోట్ల వసూళ్లు రాబడుతున్నారు. కానీ హీరోయిన్స్ లో ఒక్కరు ఇద్దరు మాత్రమే వందల కోట్ల క్లబ్ లో ఉన్నారు. కానీ శ్రద్ధా కపూర్ మాత్రం ఏకంగా తాను నటించిన ఏడు సినిమాలతో వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించి రికార్డ్ సృష్టించింది.తాజాగా విడుదల అయిన స్త్రీ 2 సినిమా ఇండియాతో పాటు, విదేశాల్లో కూడా భారీ వసూళ్లను రాబడుతూ దూసుకు పోతుంది. ఇప్పటి వరకు దాదాపుగా రూ.400 కోట్ల వసూళ్లను ఈ సినిమా రాబట్టిందని బాలీవుడ్ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. రాజ్ కుమార్ రావు హీరోగా నటించిన స్త్రీ 2 సినిమాకు బాక్సాఫీస్ వద్ద నమోదు అవుతున్న వసూళ్లు చూసి ఇండస్ట్రీ వర్గాల వారు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఉన్నారు. బాలీవుడ్ లో ఈ ఏడాది సాలిడ్ హిట్ లేదు అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా ఈ విజయం నమోదు అయ్యింది. సాహో, స్త్రీ 2 సినిమాలతో పాటు ఇంకా చిచ్చోరే సినిమా కూడా శ్రద్ధా కపూర్ కి వంద కోట్లకు పైగా వసూళ్లు ఇచ్చింది. సుశాంత్ సింగ్ రాజ్ పూత్ హీరోగా నటించిన ఆ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుని దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లు సాధించింది. ఈ అమ్మడు నటించిన మరో చిత్రం తూ జూటీ మై మక్కర్ చిత్రం కూడా ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా రూ.145 కోట్ల వసూళ్లు నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. ఈమె చేసిన లేడీ ఓరియంటెడ్ సినిమాలకు కూడా ఈ స్థాయిలోనే వసూళ్లు నమోదు అవ్వడం జరిగింది. ఏక్ విలన్, స్త్రీ, ఏబీసీడీ, భాగీ 3 సినిమాలు కూడా శ్రద్ధా కపూర్ ని వంద కోట్ల క్లబ్ లో నిలిపాయి. రికార్డ్ స్థాయిలో ఏకంగా ఏడు సినిమాలతో వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించడం ద్వారా శ్రద్ధా కపూర్ ఖాతాలో అరుదైన రికార్డ్ నమోదు అయ్యింది. ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాలు కూడా కచ్చితంగా వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు చేస్తాయని, ప్రస్తుతం బాలీవుడ్ లో అత్యధిక క్రేజ్ ఉన్న హీరోయిన్స్ జాబితాలో శ్రద్ధా కపూర్ ముందు వరుసలో ఉందని ఆమె అభిమానులు సోషల్ మీడియా ద్వారా కామెంట్స్ చేస్తున్నారు.

## పండగపూట నమితకు

## మధుర మీనాక్షి గుడిలో చేదు అనుభవం





నమిత గురించి ఇప్పటి తరం వారికి పెద్దగా తెలియకపోయినా 90 దశకంలో వారికి బాగా పరిచయం ఉండే ఉంటుంది. నమిత గురించి ఇప్పటి తరం వారికి పెద్దగా తెలియకపోయినా 90 దశకంలో వారికి బాగా పరిచయం ఉండే ఉంటుంది. సొంతం, జెమిని లాంటి సినిమాలతో కుర్ర కారు మదిలో నిద్ర లేకుండా చేసిన ఒకప్పటి ఈ స్టార్ హీరోయిన్ ఇప్పుడు రూపురేఖలు పూర్తిగా మారిపోవడంతో గబక్కుని గుర్తుపట్టలేని విధంగా ఉంది. టాలీవుడ్ లో ఆమె వెంకటేష్, బాలకృష్ణ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో పెళ్లి చేసుకుని సెటిల్ అయిపోయిన నమిత ఆ తర్వాత ఇండస్ట్రీకి కాస్త దూరమైంది. అనంతరం ఇద్దరు కవల పిల్లలకు తల్లి కూడా అయిన నమిత ఎప్పటికప్పుడు తన కుటుంబానికి సంబంధించిన విషయాలను అభిమానులతో సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ ఉంటారు. కృష్ణాష్టమి సందర్భంగా గుడికి వెళ్ళిన తమ కుటుంబానికి ఎదురైన ఈ సంఘటన చాలా బాధ కలిగించింది అంటూ ఆమె ఎమోషనల్ గా ఓ వీడియోని కూడా పోస్ట్ చేశారు. సాధారణంగా సెలబ్రిటీలు ఎక్కడికి వెళ్లినా వారికి విశేషమైన ఆదరణ లభిస్తుంది. కానీ కొన్ని సందర్భాలలో కొందరు ఒకప్పటి నటీనటులు అనుకోని పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. నటి నమిత కూడా ఇదే రకంగా చేదు అనుభవాన్ని ఎదుర్కొంది. కృష్ణాష్టమి సందర్భంగా గుడికి వెళ్లిన ఆమెను అడ్డుకున్నారు అంటూ నమిత పోస్ట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తమిళనాడులో మధుర మీనాక్షి అమ్మవారి గుడి ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం. ఈ గుడిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో పాటు నియమ నిబంధనలను కూడా గట్టిగా పాటిస్తారు. అయితే అనుకోకుండా ఈరోజు గుడికి వెళ్లిన నమితను హిందూ కుల ధ్రువీకరణ పత్రం చూపించాల్సిందిగా కోరుతూ సిబ్బంది అటకాయించారట. అన్యమతస్తులకు దర్శనంలో కొన్ని నిబంధనలు ఉన్నాయని.. వాటిని మాత్రమే తాము ఫాలో అవుతామని అధికారులు చెప్పారని నమిత ఆవేదన వ్యక్తం చేశారు. నా పెళ్లి తిరుమలలో జరిగింది.. నేను పుట్టుకతో హిందువునే.. నా పిల్లలు కూడా హిందువులే.. అని నమిత స్పష్టం చేశారు. ఇప్పటివరకు దేశంలో ఎన్నో ఆలయాలను సందర్శించాను.. కానీ ఎక్కడ నన్ను ఇలా సర్టిఫికెట్ చూపించమని అడగలేదు.. వీరి ప్రవర్తన నాకు తీవ్ర మనస్థాపాన్ని కలిగించింది అని ఆవేదన చెందిన నమిత.. ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా దేవాదాయ శాఖకు కంప్లైంట్ కూడా చేశారు. మరోపక్క సిబ్బంది మా రూల్స్ ప్రకారం ఏం ప్రవర్తించామే తప్ప ఎవరితో పరుషంగా మేము ప్రవర్తించలేదు అంటూ క్లారిటీ ఇస్తున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773